మహా చందనాది తైలము,
తలనొప్పి, శిరశ్శూల, కండ్లఎరుపు పోగొట్టి మెదడకు చల్లదనము నిచ్చును
శ్రీకృష్ణ ఆయుర్వేద ఫార్మసీ
హెడ్డాఫీసు: ఏలూరు.

ఆంధ్రపత్రిక.

ఒంగోలు పశుప్రదర్శనములు
వస్తుప్రదర్శనములు
ది 2-5-47 నుండి ది 6-5-47 వరకు
జరుగును
ప్రదర్శనశాలలకై త్వరపడుడు
కల్లూరి సోమయ్య,
కార్యదర్శి,
పశువుల సంత సంఘము, ఒంగోలు.

316791

The Andhra Patrika, Madras, } Regd No. 1118. Vol. 34 No. 18 MONDAY 21st APRIL 1947 వెల ఒకఅణా { Founder: K. Nageswara Rao

ఇండొనీసియా భవిష్యత్తు

డా॥ వాన్‌మూక్ ప్రకటన

బటేవియా, ఏప్రిల్ 19: "నేను రాజీనామా నిచ్చుటలేదు. ఈ కారణముచేత క్రొత్త గవర్నరు జనరలును నియమించు ప్రమేయమేమియు లేదు"అని నెదర్లాండ్సు ఈస్టిండీస్ గవర్నరు జనరలు డా॥ వాన్ మూక్ డచ్‌పత్రికా వ్యాఖ్యలను పురస్కరించుకొని పత్రికా ప్రతినిధులతో చెప్పెను. తానువాషింగ్టనుకు నెదర్లాండ్సు రాయబారిగా వెళ్లునను వార్త తనకు ఆశ్చర్యము కలిగించెనని ఆయన చెప్పెను. ఐనప్పటికి నెదర్లాండ్సు ఆర్థికశాఖ మంత్రితో తాను నెదర్లాండ్సులో పర్యటింప వచ్చునని నెను.

ఇండొనీసియాకు రానున్న నెదర్లాండ్సు మిషన్ జనరల్ భవిష్యత్తు విషయమై ప్రశ్నింపగా, దేశవ్యవస్థను పునర్నిర్మించు రాజకీయ కార్యకలాపములలో నది బహుశః నెదర్లాండ్స్ ప్రభుత్వ ప్రతినిధిగా వ్యవహరింప వచ్చునని, ఈ పనిని యెట్లు సాగింపవలెనో నిర్ణయించుటకు డచ్చి ప్రధాని డా॥ లూయీస్, ఖండాంతర శాఖమంత్రి జ్యూక్ మెన్ గారలు సాధ్యమైనంత త్వరలో రానున్నారనెను.

లింగాడ్ జాతీ ఒడంబడికను అమలు చేయుటకై ఇండొనీసియనులతో జరుగుచున్న రాయబారములు యెంతవరకు సాగినది వివరించుచు ఆయన యిట్లనెను: వివిధ పక్షములవారు ఆచరణయోగ్యముగా నుండదగిన ఒక పద్ధతిని కనుగొనుచున్నారు. డచ్చి బోర్నియో భవిష్యత్తుకై ఒక స్కీము తయారుచేయబడినది. అది పశ్చిమ బోర్నియో కౌన్సిలుకు సమర్పింపబడనది. ద్వీపమునందలి యితర భాగములలో త్వరలో ఎన్నికలు జరుగవలెను. నెదర్లాండ్సు ఈస్టిండీస్‌లో తూర్పు ఇండొనీసియా స్వపరిపాలన మనుభవించు రాజ్యముగా కొలొల్పబడినది. జావా, సుమత్రా, మదురాలను ఒకరిపబ్లిక్‌గా చేయబడినవి. ఇంక స్వపరిపాలన రాజ్యముగా కొలొల్పబడవలసినదని ఒక్క డచ్చి బోర్నియో మాత్రమే. లింగాడ్ జాతీ ఒడంబడిక ననుసరించి ఈ మూడు భాగములు 1949 సంవత్సరములోగా ఇండొనీసియా సంయుక్త రాష్ట్రములుగా చేయబడెను."

లీగు పరిషత్తులో పాల్గొనేటట్లు చేయడానికి రాజప్రతినిధి ప్రయత్నం

డిసెంబరు 6 ప్రకటనపై కాంగ్రెస్ తనవైఖరినిస్పష్టంచేయాలనిసూచన

పాకిస్థాన్‌ను అంగీకరించి రాష్ట్రవిభజనోద్యమాన్ని కాంగ్రెస్ విరమించాలని లీగ్ కోరిక

న్యూఢిల్లీ, ఏప్రిల్ 19: గాంధీ మహాత్ముడు ఈ మాసాంతములోగా ఢిల్లీకి మళ్లీ రావచ్చునని తెలుస్తున్నది. ఇది జరిగే పక్షంలో, గాంధీజీ ఈపరాయ్యం కూడా వైస్రాయితో పునఃచర్చలు జరుపుతాడు; మే 1 వ తేదీన ప్రారంభం కానున్న కాంగ్రెసు కార్యవర్గ సమావేశాలకు హాజరౌతాడు.

వచ్చేపక్షం రోజుల్లోనూ, రాజప్రతినిధి బ్రిటిషు ప్రభుత్వంతో జరప వలసిన సంప్రతింపులు సమాలోచనలు సమాప్తం చేసుకొని, భారత రాజకీయ నాయకులకు తాను అవలంబించదలచిన కార్యవిధానాన్ని స్థూలంగా తెలియజేయడానికి వీలు పడవచ్చును. తన కార్యవిధానానికి రాజకీయ పక్షాలఆమోదాన్ని సాధ్యమైనంత సంపూర్ణంగా సాధించడమే ఆయన ప్రయత్నమై ఉంటుంది. అయితే, వైస్రాయి ఇక ముందు వేయనున్న ఎత్తుఏమిటో నిర్ధారణగా చెప్పడం ఎవరికీ సాధ్యంగాదు. ఇదికేవలము ఊహాగానము చేయవలసిన విషయమే. ఈ సంగతి ఎలా వున్నా, ముస్లింలీగును రాజ్యాంగ పరిషత్తు తీసుకొని రావాలని ఉద్దేశ్యంతోనే వైస్రాయి యింతవరకూ ముఖ్యంగా గ్రహయత్నిస్తూ వచ్చాడనీ, ముస్లింలీగుకు పరిస్థితులను వీలైయినంత సానుకూలంగాచేసి పెట్టాలన్న అభిప్రాయముతో, వైస్రాయి డిసెంబరు 6 వ తేదీ ప్రకటన కంగీకరిస్తూ కాంగ్రెసు చేసిన తీర్మానం లో అనుమానాస్పదంగానూ అస్పష్టంగానూ ఉన్న అంశాలేమైనా ఉంటే వాటిని విశదీకరించవలసిందని కాంగ్రెసు నాయకులను కోరాడనీ విషయజ్ఞులు చెబుతున్నారు. అయితే తీర్మానాన్ని ఇంతకంటే స్పష్టీకరించడానికి కాంగ్రెసు నాయకులు సంకోచించారనీ, అదీగాక రాజ్యాంగ పరిషత్తును రద్దు చేయాలన్న కోరికను లీగు ఉపసంహరించుకో నంతవరకూ ఈ విషయాన్ని తిరగదోడి ప్రయోజనంలేదనీ కాంగ్రెసు నాయకులు సమాధానమిచ్చినట్లు తెలుస్తున్నది. పోతే, కాంగ్రెసు డిసెంబరు 6 వ తేదీ ప్రకటనను ఆమోదించిందని ఇటీవల పార్లమెంటులో జరిగిన చర్చలో అమాత్యత్రయ సభ్యులే వక్కాణించారనీ, కాబట్టి తీర్మానంలో పునః స్పష్టీకరించవలసిందేమిటో తమకు బోధపడడం లేదనీ కూడా కాంగ్రెసు నాయకులు వైస్రాయన్నారట.

ఇప్పుడు వ్యవహారం చర్చలదశ దాటిపోయిందనీ, దేశవిభజన సమస్యను ముఖాముఖిగా ఎదుర్కొని వాస్తవిక దృష్ట్యా పరిష్కరించవలసిన సమయం వచ్చిందనీ, విషయజ్ఞవర్గాలు అంటున్నవి. సరిహద్దులు ఇత్యాది సూక్ష్మవిషయాలను నిర్ణయించేముందు ఈబృహత్ సమస్యను స్థూలంగా పరిశీలించి పరిష్కరించడానికే కనీసం

(2 వ పేజీ చూడుడు)

బర్మా రాజ్యాంగ పరిషత్తు

మే 19 ప్రారంభ సమావేశం

రంగూన్, ఏప్రిల్ 19: బర్మా రాజ్యాంగ పరిషత్తు ప్రారంభ సమావేశాన్ని మే 19 వ తేదీన జరపడానికి తాత్కాలికంగా నిర్ణయించడమైనదని నేడిక్కడ విశ్వసనీయంగా తెలియవచ్చింది. రాజ్యాంగ పరిషత్తులో పాల్గొనడం విషయమై పరిహద్దు ప్రాంతాలు మేనెల మధ్యలోగా తమ నిర్ణయాన్ని తెలియజేస్తవని అనుకుంటున్నారు.

విదేశాలలో బర్మా ప్రభుత్వ ప్రతినిధుల నియామకం

రంగూన్, ఏప్రిల్ 19: లండన్, వాషింగ్టన్, ఢిల్లీ, నాంకింగ్, బాంగ్‌కాక్ నగరాలకు బర్మాప్రభుత్వ ప్రతినిధులు త్వరలోనే పంపబడతారనీ, ఈ పదవులకు ఎవరిని నియమించాలి అన్న విషయాన్ని ప్రభుత్వం ఆలోచిస్తున్నదనీ, అధికారికత్వానేను తెలియచ్చింది. బర్మాప్రభుత్వ విదేశశాఖకు యోగ్యులైన ఉద్యోగులను సమీకరించడానికి కార్యవర్గం ఒక పథకం తయారు చేస్తున్నారని తెలుస్తున్నది.

గ్రీస్, టర్కీలకు అమెరికా సహాయం

భద్రతామండలిలో రష్యా ప్రతిపాదన వీగిపోయింది

న్యూయార్క్, ఏప్రిల్ 19: గ్రీసు,టర్కీ దేశాలకు అమెరికా యిచ్చే ఆర్థిక సహాయంపై సమష్టిరాజ్యసమితి అజమాయిషీ యేర్పాటుచేయాలని, సమావేశంలో మాలటోవ్ సూచించిన ప్రతిపాదనను గత రాత్రి భద్రతా సంఘం త్రోసివేసింది. రష్యాప్రతిపాదనను బలపర్చింది ఒక్క పోలండు మాత్రమే. రష్యా ప్రతిపాదనకు ప్రతికూలంగా బ్రిటను, బెల్జియం, కొలంబియా, ఆస్ట్రేలియా మున్నగు దేశాలు ఓటుచేశాయి, యునైటెడ్ స్టేట్సు, చైనా ఫ్రాన్సు, సిరియా, బ్రెజిల్ దేశాలు ఓటింగులో పాల్గొనలేదు.

గుంటూరులో పెద్ద అగ్ని ప్రమాదం.

గుంటూరు, ఏప్రిల్ 9: మస్తాన్ దరగా దగ్గరవున్న వెంకట వల్లయ్య, మేటుపల్లి అబ్బయ్యగార్ల పుగాకు గిడ్డంగులు నిన్నరాత్రి నిప్పంటుకొని పక్కనున్న కలప అడితీ, కొన్నిపాకలూ అంటుకొని విపరీతమైననష్టం కలిగింది. మంటలు ఆకాశాన్నంటి ప్రజలకు భీతికొలిపాయి. ఫైరు సర్వీసువారు చాలా శ్రమపడి తెల్లవారకట్లకు నిప్పు ఆర్పివేశారు. ఇంతటిప్రమాదం ఈ మధ్య ఎన్నడూ తటస్థించలేదు. (స్వ. వి.)

కలకత్తా పోలీసు అత్యాచారాలు

వివిధప్రాంతాలలోకొట్లాటలు

కలకత్తా, ఏప్రిల్ 19: ఈ రోజు సంఘటనలలో అయిదుగురు చనిపోయినారు. ముప్పయి ఎనిమిదిమందికి గాయాలు అయినవి. ఇది అధికారులు నిరూపించిన వార్త. మొత్తము కొట్లాటలు పడ్డనిమిది. ఉదయము రెండు బారకాసులను తగులబెట్టటములో అల్లరులు ఆరంభమయినవి. పోలీసులు తుపాకులు కాల్చవలసి వచ్చింది కొన్ని ఇండ్లు సోదాచూడగా బాంబులు, తుపాకిమందు, ఈటెలు, కత్తులు, ఉత్తరోటాలు దొరికినవి. ఈ సందర్భములో 21 మందిని అరెస్టు చేసినారు.

అర్ధరాత్రి అప్పుడు ఒకచోట బాంబు పేలింది. ఆ ప్రాంతములో ఇండ్లు సోదా చూచినారు. ఆనిడ్ బాంబులు 14 దొరికినవి. ఇంకా ఇతర ఆయుధాలున్నూ దొరికినవి. అక్కడక్కడనే ఎనిమిది మందిని అరెస్టుచేసినారు. ఈ రోజు మధ్యాహ్నం మరి ఒకచోట బాంబు బద్దలయి ఒకమనిషి చనిపోయినాడు. పది పర్యాయములు పోలీసువారు తుపాకులు ప్రేల్చినారు.

ఈరోజు ఉదయము ఆలిపూరులో ఒక ఇంటిఆవరణలో నాటుబాంబుఒకటి ప్రేలి ఇద్దరికి గాయాలయినవి. నిన్న సాయంత్రం సంఘటనలనుంచి ఆ యిండ్లలో కొంతమంది తలదాచుకుంటూ ఉన్నారు. నిన్న సాయింత్రము కొట్లాటకు 20 మందిని అరెస్టు చేసినారు. ఆ రోజు కొట్లాటలో ఆ ప్రాంతాలలో పహరా వున్నవాడికి గాయాలు అయినవి. మరి ఆరుగురికికూడా ఆ సందర్భములో గాయాలుఅయినవి.

బెంగాల్ గ్రేడ్స్ ఆఫీసునేమను వారు సమావేశము అయి అసహాయులయిన స్త్రీల విషయములోనూ, శిశువుల విషయములోనూ పోలీసువారు కావించిన అత్యాచారాలను ఖండిస్తూ తీర్మానము చేసినారు.

దేశవిభజన తప్పదా?

పంజాబ్ విభజన కూడా నెరవేరేసూచన

'సండే అబ్జర్వర్' పత్రిక ఢిల్లీవిలేఖరి కథనం

లండన్, ఏప్రిల్ 20: బ్రిటిషువారు 1948 జూన్‌లో వెళ్లిపోయేలోపుగానే భారతదేశాన్ని హిందూస్థాన్, పాకిస్థాన్ అనే రెండు స్వతంత్రరాజ్యాలుగా విభజించడం తథ్యమేనని కనబడుతున్నట్లు బ్రిటిషు వారపత్రిక 'సండే అబ్జర్వర్' న్యూఢిల్లీవిలేఖరి వ్రాస్తున్నాడు. ఇది ముఖ్యమైన బ్రిటిషు పత్రికలలో ఒకటి. ఢిల్లీవిలేఖరి పంపినవార్తకు ప్రాధాన్యమిచ్చి నేడు ప్రకటించింది.

"దేశంలో అరాజకం ఏర్పడకుండా వుండవలెనంటే, విభజన తప్ప గత్యంతరంలేదని భారతరాజకీయ నాయకులతో జరిపిన సంప్రతింపులవల్ల లార్డు మౌంటుబాటెన్ విధిలేక నిర్ణయించుకున్నట్లు తెలుస్తున్నది.

ఇదివరలో రాయబారాలు జరిపినవారి మాదిరిగానే లార్డు మౌంటుబాటెన్‌కూడా ముస్లింలీగుకు నచ్చచెప్పి రాజీకి తీసుకురాలేకపోయినాడు. మెజార్టీపక్షమైన కాంగ్రెసుమీద తమకున్న అవిశ్వాసాన్ని శత్రుత్వాన్ని కట్టిపెట్టలనిండని ముస్లింలీగుకు ఆయన ఎంతచెప్పినా లాభంలేకపోయింది. తన రాయబారాలలో మౌంటుబాటెన్ విఫలుడైనట్లే తోస్తున్నది. జిన్నా ఏమాత్రం లొంగిరాలేదనీ, ముస్లింలీగుకు కావలసింది పాకిస్థాన్ స్థాపనేనని అతి మొండిపట్టు పట్టాడనీ, పాకిస్థాన్, ఇవ్వకపోయినట్లయితే, ఆసియాఖండంలో ఇప్పటివరకు కనివిని ఎరుగనంతటి భయంకరమైన అంతర్యుద్ధం తప్పదనీ జిన్నా వైస్రాయికి హెచ్చరిక చేశాడనీ తెలుస్తున్నది.

దేశంలో ప్రస్తుతం అనేకచోట్లవ్యాపించివున్న వర్గవైషమ్యం, అశాంతి నిస్సందేహంగా ఈ సూచననే బలపరుస్తున్నది. కాంగ్రెసువారుకూడా అనేకమంది ఇదే విధంగా అభిప్రాయపడుతున్నట్లు స్పష్టపడుతున్నది.

లార్డు మౌంటుబాటెన్ సూచించబోతున్న పరిష్కారమార్గం జిన్నాఆమోదాన్ని పూర్తిగాపొందుతుందని చెప్పడానికి వీల్లేదు. పంజాబురాష్ట్రాన్ని రెండుగా విభజించడం అవసరమని కాంగ్రెస్ కోరుతున్నది. ముస్లింలీగుకు సమ్మతం కాకపోయినప్పటికి కాంగ్రెస్‌వారు కోరుతున్న ఈ కోరిక నెరవేరవచ్చు. శీఘ్రముగా శాంతిని సామ్యంగా తీసుకొని చేర్చవలెనంటే, ప్రాణాన్ని కాపాడడానికి ఒకచేతిని తెగవరకవలసివస్తే, అలా చేయక తప్పదుకదా మరి!

కాంగ్రెస్‌వారు కోరుతున్న బెంగాలు విభజనకూడా నెరవేరినట్లయితే, బిశ్వర్యవంతమైన కలకత్తా లేక ప్రాచ్యపాకిస్థాన్‌కు దక్కదు. బెంగాలు విభజనను కాంగ్రెస్‌వాదులు కోరుతున్నారంటే, దాని అంతర్యమిదే. పంజాబు, బెంగాల్ విభజన జరిగినప్పుడు, ఇక మిగిలేది పాకిస్థాన్ ఛాయమాత్రమే.

కాంగ్రెస్, ముస్లింలీగులను కూడదీసుకురావడంలో వైస్రాయి విఫలుడైనాడంటే అందులో ఆశ్చర్యపడవలసిం దేమీలేదు. ఈ రెండు రాజకీయపక్షాల మధ్య ఎంత విభేదమున్నదో భారతదేశానికి సలుపబడున్నవారిలో చాలామందికి బోధపడదు. రాజకీయ లక్ష్యాల సాధనకు బలప్రయోగం పనికిరాదని ఈ వారంలో జిన్నా గాంధీజీ వైస్రాయి ప్రేరణమీద ఒకసంయుక్త విజ్ఞప్తిచేశారు.

భారతదేశంలోవున్న వివిధ తెగలవారు తాము ఏ దృక్పథానికి చెందినవారైనప్పటికి, దౌర్జన్యచర్యలు జరిపి, అశాంతి ఏర్పరచకూడదనీ, అట్టి చర్యలకు దోహదంచేసే ఉపన్యాసాలను, రచనలను సాగించకూడదనీ గాంధీ, జిన్నాలు తమ విజ్ఞప్తిలో పొందుపరిచారు.

ఈవిధంగా ఒక సంయుక్త ప్రకటనను సాధించినందుకు వివిధ పక్షాల వారూ వైస్రాయిని ప్రశంసించారు. రాష్ట్రపతి ఆచార్యకృపలానీ చేతకూడా వైస్రాయి ఈవిజ్ఞప్తిమీద సంతకంపెట్టించడం మంచిదని మొదట అనుకున్నాడట. రాష్ట్రపతి సంతకంకూడా చేయించే పక్షంలో తాను సంతకంపెట్టకం ఆ సంధి వమని జిన్నా వైస్రాయికి స్పష్టంగా చెప్పివేసినట్లు నమ్మకంగా తెలుస్తున్నది. వైస్రాయి ఎంతో చాకచక్యంతో రాష్ట్రపతికి విషయమంతా నచ్చచెప్పి, ఆయన సంతకంతో నిమిత్తం లేకుండా విజ్ఞప్తిని ప్రకటించగలిగాడు.

వచ్చే సోమవారం నాడు భారత రాజ్యాంగ పరిషత్తు ఇక్కడ తిరిగి సమావేశం కాబోతున్నది. ఐతే ముస్లింలీగ్ అందులో పాల్గొనేసూచన లేమాత్రం లేవనే చెప్పాలి.

వైస్రాయి భవనంలో రాజప్రతినిధి, పండిట్ నెహ్రూ, డా॥ ఖాన్ సాహెబు సరిహద్దు గవర్నరు సర్ ఔరంగ్ ఖాన్ కారోగారలు జరిపిన సమావేశఫలితంగా వాయవ్య సరిహద్దురాష్ట్ర పరిస్థితి శాంతించవచ్చునని ఆశ కనిపిస్తున్నది. ఆ రాష్ట్రంలో ఉభయపక్షాలతో మిశ్రమ ప్రభుత్వం ఏర్పడుతుందేమోననిపిస్తున్నది.

ఆ రాష్ట్ర కాంగ్రెస్ మంత్రివర్గం అవలంబించవలసిన సమాధాన వైఖరిన్నూ, జైళ్లలో వున్న ముస్లింలీగర్లనందరినీ విడుదల చేస్తున్నందున్నూ, ఆ ప్రభుత్వం పట్ల ప్రతికూలభావము, ఇప్పటి వరకూ ఏర్పడిన ప్రమాదపరిస్థితి తొలగిపోవచ్చు.

సస్యాభివృద్ధి విధానాంక్రింద రయితులకు వ్యవసాయశాఖవారు అద్దెకిస్తున్న పంపింగు ఇంజనుల తక్కువ అద్దె సౌకర్యము 1947 జూను ఆఖరువరకు కొనసాగించుటకు ప్రభుత్వంవారుఉద్దేశించినది

పాకిస్థాన్ ఏర్పాటైనా బెంగాల్ ముస్లింలకుశాశ్వతమైనసుఖంఉండదు

రాష్ట్రవిభజనముకంటే మార్గాంతరము లేదని యన్. ఆర్. సర్కార్ ప్రకటన

కలకత్తా, ఏప్రిలు 19: "బెంగాలు రాష్ట్రములో ముస్లిములు తలపెట్టిన పాకిస్తాను స్థాపనము అయి ముస్లిములు సంతృప్తి చెందినప్పటికిన్నీ ముస్లిములకు శాశ్వితము అయిన సుఖము ఏమిన్నీ ఉండదు." అని యన్. ఆర్. సర్కార్ గారు యీ రోజు ప్రకటనములో తెలియచేసినారు. ఈ మధ్య బెంగాలు ప్రధాన మంత్రి సుహ్రావర్దీ చేసిన ఉపన్యాసాలకున్నూ, ప్రకటనలకున్నూ సమాధానముగ యన్. ఆర్. సర్కార్ ఈ ప్రకటనము చేసినారు:

"ఇంగ్లండులోనున్నూ బెంగాలు విభజనకు బెంగాలు హిందువులు పాటుపడినారు. కాని, ఈ విధముగా ఇంతకాలము పాటుపడినవారు ఈనాడు విశాల బెంగాల్ రాష్ట్రములో ఒకభాగములో తలదాచుకోతలచినారంటే వారికి అంతకన్నా మార్గాంతరము కలిగించలేదు. బెంగాలు రాష్ట్ర ప్రధానాధ్యక్షుడున్నూ, ముస్లిము లీగువారి ముఖాకృతిన్నీ అయిన సుహ్రావర్దీ ఇటీవల ఉపన్యాసాలలోనూ, ప్రకటనలలోనూ విశాలబెంగాలు అని చెపుతున్నాడు. ఆయన చెప్పే బెంగాలుకు కేంద్ర ప్రభుత్వముతో నిమిత్తములేదు. ముస్లిముల ప్రాజాపత్యముతో, సమస్త విశ్వైశ్వర్యములతో తులతూగే బెంగాలుగా ఉంటుంది. పయిగా ఇప్పుడు బెంగాలులో ఏమి జరిగినప్పటికిన్నీ బెంగాలీలు అందరున్నూ సాంస్కృతికముగానూ రక్తసంబంధముగా ఒకటిగా ఉన్నారనికూడా సుహ్రావర్దీ అంటున్నాడు. ఇంతేకాదు. అల్పసంఖ్యాకర్గనువారిని భద్రముగా సురక్షితముగా ఉంచేస్థానమని అంటున్నాడు.

2 వ పేజీ చూడుడు

'హరిజనప్రవేశం ఆపు చేయాలి'

చిత్తూరుజిల్లాకోర్టులో దావా

తిరుపతి, ఏప్రిల్ 19: శ్రీ వేంకటేశ్వరాలయంలో హరిజనులకు ప్రవేశమివ్వడం ఆపుచేస్తూ ఉత్తరు చేయవలసినదని కలకత్తా విశ్వవిద్యాలయానికి చెందిన మహామహోపాధ్యాయ ఎన్. ఎస్. అనంతకృష్ణశాస్త్రిగారు నిన్నను చిత్తూరుజిల్లా కోర్టులో దావా దాఖలుచేశారు. ఈ విషయంలో ఇంజన్షన్ ఉత్తరువులకోసం శ్రీ శాస్త్రిగారు హైకోర్టుకుకూడా వెళతారని తెలుస్తున్నది. (స్వ. వి.)

స్వాతంత్ర్యం సిద్ధించినతరువాత కాంగ్రెస్‌ప్రజాపక్షంగామారిపోవచ్చు

ఆంధ్రపత్రిక విలేఖరి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 17: కాంగ్రెస్ వారులను ప్రస్తుత సమయంలో రెండు ప్రధానసమస్యలు ఎదుర్కొంటున్నవి—దేశవ్యాప్తమైన కార్మిక అశాంతి, కాంగ్రెస్ సంస్థ భవిష్యత్తు.

భారత స్వాతంత్ర్య సంపాదన కారకే కాంగ్రెస్ స్థాపింపబడినది. స్వాతంత్ర్య సంపాదనే తిరుగకు కాంగ్రెస్ లక్ష్యముగ ఉన్నది. 1918 లోనే కాంగ్రెస్‌లో బ్రిటిషువారు అధికారమును భారతీయుల పంచేసి దేశంనుండి వెళ్లిపోవడముతో ఈ లక్ష్యం సిద్ధిస్తుంది. ఆ తరువాత కాంగ్రెసుకు ఒక లక్ష్యం అంటూ లేదు. దేనికోసరమూ పనిచేయవలసిన అగత్యంలేదు. అయినా కాంగ్రెసును ఆవిధంగా అంతరించిపోని వ్వరాదని కొందరుకాంగ్రెసువారులు అభిప్రాయపడుతున్నారు. కాంగ్రెస్‌ను పునరుజ్జీవింపచేయాలనిపిరువాదిస్తున్నారు. భారత ప్రజల యావన్మంది సమాభివృద్ధికి పనిచేయునట్టి ప్రజాపక్షపు

2 వ పేజీ చూడుడు

'అమాత్యపథకంఏర్పరచినపరిమితులకు లోబడే పరిషత్తుపనిచేయాలి'

రాయబారసంఘాల ఒడంబడికను ఆమోదించమని సంస్థానప్రజలకు నెహ్రూ విజ్ఞప్తి

గ్వాలియర్, ఏప్రిల్ 18: భారత సంస్థానాల ప్రతినిధులు ఇప్పటివరకూ రాజ్యాంగ పరిషత్తులో చేరియుండలేదు ఎన్నిపర్యాయములు అహ్వానించినా ముస్లింలీగ్ సభ్యులు పరిషత్తులో నేటి వరకూ పాల్గొనియుండలేదు. ముస్లింలీగ్‌వారు ఎప్పుడైనా రావచ్చును. ద్వారం తెరిచేఉంచినాము. అయితే ఒక విషయంమాత్రం స్పష్టంచేయక తప్పదు. ఏవి ఎలా ఉన్నా రాజ్యాంగపరిషత్తు మాత్రం తనపని చేసుకుంటూ ముందుకు నడుస్తూనే ఉంటుంది." అని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ అఖిలభారత సంస్థాన ప్రజామండలి వార్షికసభలో ప్రకటించారు. (పండిట్ నెహ్రూ ప్రసంగం తొలిభాగం నిన్నటిపత్రికలో ప్రచురింపబడినది. ఇప్పుడు రాజ్యాంగ పరిషత్తులో చేరనట్టి సంస్థానాలను శత్రురాజ్యాలుగా ఎంచడమౌతుందని హెచ్చరించారు.)

"వెనుకనే అట్టి రాజ్యాంగ రచన అవసరంగా ఉండేది. ఇప్పుడు, భారతదేశం నుండి వెళ్లిపోతామనే నిర్ణయాన్ని బ్రిటిషువారు ప్రకటించిన తరువాత, అట్టి రాజ్యాంగరచనా కార్యక్రమం అత్యవసరంగా జరుగవలసిఉంది. ఏ ప్రాంతానికైనా సరే ఇండియన్ యూనియన్‌లో చేరడానికి ఇష్టంలేకపోతే అట్టిప్రాంతాన్ని బలవంతంచేసి ఇండియన్ యూనియన్‌లో చేర్చడానికి కాంగ్రెస్ ప్రయత్నించదు. ఈ విషయాన్ని కాంగ్రెస్ ఇదివరకే స్పష్టంచేసింది. దేశంలో ఏ ప్రాంతమైనా యూనియన్‌లో చేరక ఉండిపోదల్చుకుంటే మహారాజులాగా ఉండిపోవచ్చు. కాని అలాంటి ప్రాంతాలతో ముస్లిందు మీకు ఎలాంటి సంబంధాలు పెట్టుకోవాలనే సంగతిని మనం తరువాత నిర్ణయించుకుంటాం.

"అప్పో, ఒప్పో రాజ్యాంగపరిషత్తు రాయబారసంఘం, సంస్థాన రాయబార సంఘంలో ఒక సమాధానానికి వచ్చింది. రాజ్యాంగపరిషత్తుకు సంస్థాన ప్రతినిధులను ఎన్నుకొనే పద్ధతికి సంబంధించిందీ ఒడంబడిక. రాజ్యాంగపరిషత్తు అమాత్యపథకంలో ఒకభాగం. కనుక ఆ పరిషత్తు బ్రిటిషుప్రభుత్వం ఏర్పరచిన పరిమితులకు లోబడే పనిచేయవలసి ఉంటుంది. మన ఇష్టంవచ్చిన పద్ధతిన ఈ పరిషత్తు పని చేయకలిగి ఉండాలని అందరం వాంఛించాం. మనం కోరిందేమిటి? కోరలగిందేమిటి అన్నదికాదు ప్రశ్న. ప్రస్తుత పరిస్థితులలో సాధ్యమైంది ఆవరణయోగ్యం అయింది ఏమిటన్నదే ప్రశ్న. రాజ్యాంగ పరిషత్తే బ్రిటిషుప్రభుత్వ సృష్టి పరిషత్తుకు బ్రిటిషు అమాత్యపథకం ఒకవిధంగా ఎల్లకట్టింది. దానిలో పుసే పరిషత్తు పని చేయాలి. అట్టి పరిషత్తు ప్రతినిధులను ఎన్నుకొనవలసిందిగా ప్రజామండలిని కోరజాలదు. సంస్థానాధీశ్వరులు చూపించే మార్గానే, వారు పంపేదారినే సంస్థానాల ప్రతినిధులు పరిషత్తులో ప్రవేశించాలని అమాత్య పథకం నిర్దేశించింది. అయితే రాజ్యాంగపరిషత్తు రాయబార సంఘం సంస్థానాల సంఘంతో సమాధానం పడినప్పుడు అట్టి సమాధానాన్ని సంస్థాన ప్రజలుకూడా ఆమోదింపవలసి ఉంటుందని స్పష్టంచేయబడింది. కొన్ని విషయాలను, అవిమాకు ఇష్టంగా లేకపోయినా, మేము అంగీకరించినాము. సంస్థానాలు పరిషత్తులో పాల్గొనడానికి అట్టి అంగీకారం దోహదం చేస్తుందని భావించినందువల్లనే అలా చేసినాము.

"దేశవిభజనకు కాంగ్రెస్ అదినుండి విముఖంగానేఉన్నది. కాని వాస్తవిక పరిస్థితుల గమనించి పంజాబ్ విభజనను సూచిస్తూ కాంగ్రెస్ కార్యవర్గం ఇటీవల ఒక తీర్మానం చేసింది. పరిస్థితులనుండి బయట పడేందుకు మార్గాంతరం లేనందువల్ల కాంగ్రెస్ అలాచేసింది. ఇక్కడ కూడా ఏదివాంఛనీయం అన్నది కాదు ప్రశ్న. కేవలం ప్రత్యక్ష పరిస్థితులను ఎదుర్కోవడం ఎలాఅన్నదే. పంజాబును

2 వ పేజీ చూడుడు

రాజకీయఖైదీల విడుదల చేయుటకు సరిహద్దు ప్రభుత్వ నిర్ణయం

పెషావరు ఏప్రిల్ 19: అనుకూల పరిస్థితులు ఏర్పడగానే రాజకీయ ఖయిదీలందరూ విడుదలయినవి సాగించడానికి వీలుపడదు." అనుగుణముగా అనుకూల పరిస్థితులు ఏర్పడగానే రాజకీయ ఖయిదీలందరినీ బేషరతుగా విడుదల చేయవలసినట్లుగా సరిహద్దు రాష్ట్రప్రభుత్వము వారు ప్రకటించినారు. ఆ ప్రకటనములో ఇంకా ఈ విధముగాఉంది.

జిన్నాగాంధీవిజ్ఞప్తిని సరిహద్దురాష్ట్ర ప్రభుత్వమువారు సంపూర్ణముగా ఆమోదిస్తున్నారు. అత్యంతశ్రద్ధాసక్తులతో ఈ రాష్ట్రీయ ప్రజలందరున్నూ ఆవిజ్ఞప్తి పాటించవలెనని ప్రభుత్వమువారు కోరుతున్నారు. అక్రమనర్యలకున్నూ, జాతీయవ్యతిరేకన్నీ పూనుకోడమే కాకుండా అటువంటి విషయాలకు ప్రోత్సాహముగా మాట్లాడరాదనిన్నీ వ్రాయరాదనిన్నీ ప్రభుత్వము వారు చెబుతున్నారు. ఆ విజ్ఞప్తికి అనుగుణముగా అనుకూల పరిస్థితులు ఏర్పడగానే రాజకీయ ఖయిదీలందరినీ బేషరతుగా అనుభవిస్తున్నవారిని కాకుండా, తక్కిన రాజకీయ ఖయిదీలను అందరినీ బేషరతుగా విడుదల చేయవలసినదని కోన్నాము. ఆయాయ్యక్తుల రాజకీయ ప్రాయాలతోకాదు, శాంతియుతముగా చేసే సఫల విషయములోకాని ప్రభుత్వమువారు జోక్యము కలిగించుకోనే ఉద్దేశము ఏమిన్నీలేదు. సంస్థాపనలున్నూ, సభలు చేయడమున్నూ యిదివరలో రాష్ట్రము అంతటా అనుజ్ఞకానికి లోబడేవి. అందువల్ల మామూలు పరిస్థితులు ఏర్పడి అంతవరకున్నూ సభలు సమావేశములు జరగవలసి వీలుపడదు." అని

మద్రాసు అసెంబ్లీ

ప్రశ్నోత్తరాలు

మదరాసు, ఏప్రిల్ 19: మదరాసు అసెంబ్లీసభ యీ దినం 11 గంటలకు స్పీకరు శ్రీ జి. శివషణ్ముగంగారి అధ్యక్షతన జరిగింది. ప్రధాని శ్రీ ఓమందూరు రెడ్డియార్ గారు సభకు రాలేదు. ప్రశ్నోత్తరాలకాలంలో యస్. యం. అన్వార్ సాహేబు ప్రశ్నకు సభానాయకుడు డా॥ సుబ్బరాయన్ గారు సమాధానం చెప్పుచూ రాష్ట్రంలోని దినపత్రికలు, భారతదేవి, తంతి అను దేశభాషపత్రికలు ముస్లిముల ఆత్మగౌరవానికి భావాలకు విరుద్ధమైన నిందాత్మకములను వ్రాతలను ప్రచురించిన విషయమై ఆక్షేపిస్తూ తిరువణ్ణామలై కున్నూరు మేలపాళెం మున్నగు స్థలాలనుండి ఫిర్యాదులు అందినవనియు, ప్రభుత్వంవారు ఆరోపణలను విమర్శగా ఆలోచించి ఎట్టిచర్య తీసుకోవలసిన అవసరంలేదనే నిర్ణయమునకు వచ్చినట్లుచెప్పిరి.

ఇస్మైల్: ఆ వ్రాతలు వైషమ్యమును పురికొల్పునవికావనియా ప్రభుత్వం యొక్క అభిప్రాయము?

స: ఆ వ్రాతలను పరిశీలించే ప్రభుత్వం యిట్టి చర్యతీసుకోడం అవసరంలేదనే నిర్ణయమునకు వచ్చియున్నది.

ప్ర: ఈ విషయమై ముస్లిములకు ఆగ్రహం కలిగియున్న సంగతి ప్రభుత్వం ఎరుగునా?

స: ఎరుగదు.

సీతీసాహేబు: ఈ విషయమై విచారణచేయుటకు ప్రభుత్వం ఒక కమిటీని నియమించునా?

స: కమిటీ నియమించే ఉద్దేశ్యంలేదు.

రజాఖాన్: ఈ పత్రికలు మతవైషమ్యములను పురికొల్పి కలహములను ప్రోత్సహిస్తున్నవని ప్రభుత్వం ఎంచడంలేదా?

స: ప్రభుత్వం ఆ విధంగా అనుకోడంలేదు.

ప్రధాని ప్రశ్నలకు జవాబు చెప్పకపోవడంగూర్చి ప్రశ్న

ఈ సమయంలో రజాఖాన్ గారు లేచి ప్రధాని ప్రత్యుత్తరం యివ్వవలసిన ప్రశ్నలకు వేరే మంత్రి బదులుచెప్పే ఏర్పాటు ఎల్లప్పుడూ సాగునాయని సమాచారం తెలుసుకొనుటకు ప్రశ్నించిరి. ప్రధాని ఇంగ్లీషులో జవాబు చెప్పలేనిపక్షంలో వారు తమిళంలోనైనా ఎందుకు సమాధానం చెప్పరాదనికూడా వారనిరి. ఈ ప్రశ్నకు సమాధానం రాలేదు.

గ్రామ వైద్యశాలలు

రాష్ట్రంలో మొత్తంమీద 188 గ్రామ వైద్యశాలలున్నవనియు, డాక్టర్లు లేనికారణంవల్ల 47 వైద్యశాలలు మూసివేయవలసివచ్చినదనియు ప్రజారోగ్యమంత్రి శ్రీ ఏ. బి. శెట్టిగారు చెప్పిరి. వాటికి బదులుగా ప్రభుత్వ చికిత్సాలయాలు నెలకొల్పే ఆలోచన ప్రస్తుతం లేదని కూడా వారు చెప్పిరి. డాక్టర్లకు దొరికే పారితోషికం తక్కువగా నుంటున్నదనే కారణమువల్లనే వారు గ్రామాలకు వెళ్లి పనిచేయుటకు యిష్టపడకున్న మాట వాస్తవమా యని అడిగిన ప్రశ్నకు సమాధానంగా యుద్ధానికి డాక్టర్లు వెళ్లి పోవడంచేత మొదట ఆవైద్యశాలలు మూసివేయవలసివచ్చినదనియు, ఇపుడా వైద్యులు యుద్ధంనుండి వచ్చిననూ వారలు గ్రామాలకు వెళ్లుటకు యిష్టపడుట లేదనియు మంత్రిగారు చెప్పిరి. గ్రామాలలో వారి ఉద్యోగం ఆకర్షణీయముగ నొనర్చుటకు గ్రాంటులుకూడా యిటీవల హెచ్చింపబడినవనియు, యీ మొత్తాలే గాకుండా వారలు ప్రయివేటుగా వైద్యంచేసి ఆర్జించుకోవచ్చుననియు చెప్పిరి.

అనంతపురం జిల్లాలో కాల్వలమరమ్మతు

అనంతపూరు జిల్లాలో కొత్త కాల్వ మరమ్మతు చేయవలెనని తాడిపత్రి గ్రామస్థుల మహజరుపై అనంతపూరు జిల్లాకలెక్టరు గావించిన సిఫారసునుగూర్చి ప్రభుత్వంవా రెట్టి చర్య తీసుకొన్నారని శ్రీ రాయప్పగారు అడిగిన ప్రశ్నకు రివిన్యూ మంత్రి శ్రీ కళా వెంకట్రావుగారు సమాధానం చెప్పుచూ రివిన్యూబోర్డువారికి జిల్లా కలెక్టరు ఎస్టిమేట్లను పంపివున్నాడనియు, దానిని బోర్డువారు పరిశీలిస్తున్నారనియు చెప్పిరి. ఎస్టిమేట్లు మంజూరు అయిన వెంటనే ఆ విషయమై జిల్లా కలెక్టరు అవసరమైన చర్య తీసుకొనగలడని కూడా వారు చెప్పిరి. బీడుపడిన తటాకములు గుత్తితాలూకాలో లేవనియు, తాడిపత్రి తాలూకాలో అట్టివి 30 యున్నవనియు రివిన్యూమంత్రిగారు చెప్పిరి.

ఆ పాడైన తటాకములను మరమత్తు చేయుటకు సాధ్యమైనంత త్వరలో చర్య తీసుకొనగలమనునది కూడా వారు ఉపప్రశ్నలకు సమాధానము చెప్పిరి.

త్యాగలేరు రిజర్వాయరు

మార్కాపూరు తాలూకాలో ఎనుగొండపల్లి గ్రామమువద్ద త్యాగలేరుమీద రిజర్వాయరు నిర్మించే విషయమై ఒక స్కీమును యిరిగేషను చీఫ్ ఇంజనీరు విచారణ బహుశాపూర్తి అయియున్నదనియు, అందుకు ఎస్టిమేట్లు యింకా ప్రభుత్వానికి అందలేదనియు బహుశాఅందుకు సుమారు 2.20 లక్షలు పట్టవచ్చుననియు దానివల్ల 320 ఎకరాలు సాగు అగుననియు పబ్లికువర్క్సు మంత్రి శ్రీ భక్తవత్సలంగారు శ్రీ యస్. వెంకట సుబ్బయ్యగారి ప్రశ్నకు సమాధానం చెప్పి 8. అధికారోత్పత్తి స్కీము క్రింద 1947-48 సంవత్సరంలో యీపనిని నిర్వహించు ఉద్దేశ్యం ప్రభుత్వానికి యున్నదనికూడా వారు తెలిపిరి.

పరిశ్రమలను జాతీయ మొనర్చడం

పరిశ్రమలను జాతీయమొనర్చడంగూర్చి శ్రీ నాగప్పగారు అడిగిన ప్రశ్నకు సమాధానంగా రక్షణకు వలయు పరిశ్రమలు ప్రభుత్వం ఆధీనమున నూ అజ్మాయిషీక్రిందను నుండునని యు ఇనుము, ఉక్కు, పెద్దపెట్టు బడులు కావలసిన ప్రధాన పరిశ్రమలు ప్రభుత్వాధీనమున మాత్రమే యుండగలవనియు యితరవాటి విషయంలో ప్రభుత్వపు కంట్రోలు మాత్రమే నుండునని యు పబ్లికువర్క్సు మంత్రి శ్రీ భక్తవత్సలంగారు చెప్పిరి.

శ్రీ నాగప్ప: దత్తమండలాలలో పరిశ్రమల అభివృద్ధికి చాలా అవకాశంయుండే విషయం ప్రభుత్వానికి తెలుసునా?

స: ఔను.

శ్రీ నాగప్ప: అట్లయితే దత్తమండలాలలో పరిశ్రమలను నెలకొల్పి అభివృద్ధి పరచుటకు ప్రభుత్వం యత్నించునా?

స: నోటీసు.

కోహినూరు వజ్రము భారతదేశముదికాదు

సామ్రాజ్యమువారి సొత్తట

లండను, ఏప్రిల్ 17: కోహినూరు వజ్రాన్ని పూర్వము ఈస్టుఇండియాకంపెనివారు విక్టోరియారాణికి బహుమానముగాఇచ్చినారు. అందువల్ల ఆవజ్రము సామ్రాజ్యానిదికాని రాజుగారి సొంతసొత్తుకాదు. రాజుగారి ఆభరణాలను అన్నిటిని ఉంచే సెంటుజేమ్సు రాజభవనములో దాచిఉంచే లార్డుచేంబర్లేను కార్యాలయమువారు ఈ వజ్రాన్ని భారతదేశానికి యిచ్చివేసేవిషయములో ఏమీ చెప్పదలచుకోలేదు. ఆవజ్రము విషయములో మేము చెప్పతగిందు ఏమీలేదని ఆకార్యాలయాధికారి ఒకరు చెప్పినారు. మామూలుగా రాజుగారి ఆభరణాలన్నీ లండన్ గోపురములో (టవర్ లో) దాచిఉంచుతారు. ఆ గోపురము కాపలాకానే పోలీసువారిది ఆఆభరణాలపూచి అంతేనూ. యుద్ధము ఆరంభముకాగానే రాజుగారి ఆయాఆభరణాలను అన్నిటినీ ఒకరహస్య రాజభవనానికి పంపించివేయడము అయింది. అవి ఇంకా తిరిగిరాలేదు. ఆ రహస్యప్రదేశము ఏదో ఏమిటో మొదలయినవివరాలన్నీ పోలీసు అధికారులుచెప్పరు. ఏమంటే అది యుద్ధరహస్యాలకు సంబంధించిన విషయము. అయితే కోహినూరు వజ్రము భద్రముగాఉంది. అది ప్రపంచములో అన్ని రత్నాలలోనూ పెద్దదికాకపోయినప్పటికిన్నీ చాలా ప్రసిద్ధము అయింది. ప్రపంచములో ఉన్న వజ్రాలు అన్నిటిలోనూ పెద్దది "కలినాన్"అనేది. అది ట్రాన్స్‌వాల్ వజ్రాల గనులలో దొరికింది. దానిని తొమ్మిది ప్రత్యేక వజ్రాలుగా కోసిన ఏడవ ఎడర్డుచక్రవర్తికి దక్షిణాఫ్రికావారు కానుకగాఇచ్చినారు. దాని బరువు 516 కారట్లు. ఈ రెండు కాకుండా ఇంకొకవజ్రము ఆర్లాఫ్ అనేది ఉంది. అది ఒక ఫ్రెంచివాలికుడు ఒక బ్రాహ్మణదేవాలయము దొంగిలించుకొని పోయింది. కోహినూరు వజ్రము బరువు మొద 186 కారట్లు ఉండేది. అయితే అది యిప్పుడు 106 కారట్లు బరువేఉంది. రీజెంటు అనే మరొకవజ్రమున్నూ భారతదేశము సంపాదించిందిఉంది. దాని బరువు 410 కారట్లు, హైదరాబాద్ నిజాం వజ్రము 277 కారట్ల బరువుఉంటుంది.

లండను మ్యూజియములో భారతదేశము తాలూకు వస్తుసంచయము ఏదయినా ఉన్నట్లయితే దానికి సుధతాతయారు చేయవలసిందని కోరగా భారతదేశప్రభుత్వమువారు తమ సొత్తుగా క్లెయిము చేయకలిగింది ఏమీలేదని లండన్ మ్యూజియమువారు చెప్పినారు. అనేకపత్రాలు ఇండియాఆఫీసులో ఉన్నవి. ప్రాచీన చరిత్రకు సంబంధించిన భారతదేశవస్తువులను ఇచ్చివేసేవిషయములో ఇటీవలనే భారతదేశ మంత్రి పెతిక్ లారెన్సు సిలోన్ మహాబోధి సంఘమువారికి బుద్ధుడి అస్థులను ఇచ్చివేసినాడు. అవి అనేక సంవత్సరాలనుంచి ఇక్కడ మ్యూజియములో ఉన్నవి.

కాంగ్రెస్‌కార్యవర్గసభకు ప్రత్యేకాహ్వానాలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 17: డా॥ పట్టాభి సీతారామయ్య, పండిట్ గోవిందవల్లభ పంత్, జైరాందాస్ దౌలత్‌రామ్‌గార్లను కాంగ్రెసు కార్యవర్గ సమావేశానికి రావలసిందని రాష్ట్రపతి ప్రత్యేకాహ్వానాలు పంపినట్లు తెలుస్తున్నది. యు. ప్రె

బెంగాలు విభజనము

(1-వ పేజీ తరువాయి)

భారతదేశ యూనియన్‌తో సంబంధంలేని సర్వస్వతంత్ర బెంగాలు రాష్ట్రము ముస్లిములకుగానీ, ముస్లిమేతరులకు గాని ప్రయోజనకరముగా ఉండదు. అది వెనుకంజ వేయడముగానే ఉంటుంది. విశాల బెంగాలు రాష్ట్రము అనేట్లయితే ప్రభుత్వము అన్ని వర్గాలవారితోనూ యేర్పడవలసి ఉంటుంది. కాని ఒక వర్గమువారు తక్కిన వర్గాలవారిని పరిపాలించడముగా ఉండడానికి వీలులేదు. ఒక శాసనాన్ని ముస్లిమేతరులు శిరసావహించవలెననేట్లయితే ఆ శాసనరచనలో వారికి ప్రమేయము ఉండి తీరవలెను. యావత్తు బెంగాలు ప్రజల యోగక్షేమాన్ని ప్రభుత్వ పద్ధతి ఉండవలెను. ముందు ముస్లిములు ఆ తరువాత తతిమ్మా విషయాలుఅనడానికి వీలుకాదు.

ముస్లిమేతరులు బెంగాలులో యెంతో వ్యతిరేకముగా ఉన్నప్పటికిన్నీ బ్రిటీషువారి దగ్గరనుంచి పాకిస్తాన్ ఒక బహుమానముగా వస్తుందని సుహ్రావర్దియున్నూ ఆయన అనుచరులున్నూ బహుశః నమ్ముతూ ఉండవచ్చును. అట్లా కాకపోయేట్లయితే బలాత్కారముతో సాధించవచ్చునని వారు విశ్వసిస్తూ ఉండవచ్చును. ఇష్టములేనివారిని అందులో ముఖ్యముగా ఒక వర్గమువారిని బలాత్కరించినందువల్ల ఉత్తరత్రా ముస్లిములకు లాభదాయకముగా ఉంటుందా అని ప్రశ్నిస్తున్నాను. బెంగాలు పాకిస్తాన్ రాజ్యముగా చేసి ముస్లిములు తృప్తిచెందినప్పటికిన్నీ ముస్లిములకు శాశ్వతమయిన సుఖము ఉండదు. ముస్లిము నాయకులు ప్రశాంత చిత్తముతో ఈ విషయము ఆలోచించి చూడడము మంచిది. ఈ విషయము శాంతచిత్తముతో ఆలోచించి చూచేట్లయితే ఇదంతా ఒక అసంభావ్యకల్పనముగా వారికే తోచగలదు.

కాంగ్రెస్ భవిష్యత్తు

[1 వ పేజీ తరువాయి]

ముగ కాంగ్రెస్ మారిపోవాలని వీరు సూచిస్తున్నారు.

దేశవ్యాప్త కార్మిక సమ్మెలు, అశాంతి కాంగ్రెస్ ప్రభుత్వముల యావత్తు శక్తిని హరిస్తున్నవి. కార్మిక రంగంలో కమ్యూనిస్టులకు, సోషలిస్టులకు కాంగ్రెస్‌వారికి తీవ్ర పోటీ ఏర్పడింది. ప్రతివారూ కార్మిక వర్గాల ప్రాపకాన్ని సంపాదించడానికి ప్రయత్నిస్తున్నారు. ప్రస్తుతం ట్రేడ్ యూనియన్ కాంగ్రెసులో పెత్తనం అంతా కమ్యూనిస్టులు, సోషలిస్టుల చేతుల్లోనే ఉంది.

కేంద్రజీతాల కమీషన్ సిఫార్సులు బహిరంగం కాగానే బొగ్గు గనుల్లోనూ, రైల్వేలోనూ, తపాలా తంతి కాఖలోనూ పని చేస్తున్న వారందరూ సమ్మె చేయుటకు సంకల్పించి ఉన్నట్లునూ అందుకు ఏర్పాట్లు జరుగుతూ ఉన్నట్లునూ తెలుస్తున్నది.

క్రిందటి రెండుసంవత్సరాల్లోనూ కాంగ్రెస్ కార్మికసంఘాలను స్థాపిస్తూఉంది. మే 4 వ తేదీన అఖిలభారత మజ్దూర్ సేవకసంఘం ఇక్కడ సమావేశం అవుతుంది. ఆసమావేశంలో అఖిలభారత జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ స్థాపనచర్చకు వస్తుంది.

ప్రకాశంగారికి రక్షణ కావాలని పిటీషన్

బాపట్ల, ఏప్రిల్ 18: శ్రీ టంగుటూరు ప్రకాశం పంతులుగారిని హత్యచేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయనీ, శ్రీ పంతులుగారి ప్రాణరక్షణకు బందోబస్తు ఏర్పాటుచేయవలెనని శ్రీ భట్టిప్రోలు సూర్యప్రకాశరావుగారు 15 వ తేదీన స్థానిక సబ్ మేజస్ట్రేట్ కోర్టులో పిటీషన్ దాఖలుచేశారు.

మేజస్ట్రేటుగారు వాది ప్రమాణ వాజ్మూలం తీసికొనేందుకు 21 వ తేదీకి వాయిదావేశారు. స్వ. వి.

శ్రీజయప్రకాశనారాయన్‌గారి ఆంధ్రపర్యటనం

చెన్నపురి ఏప్రిల్ 20: శ్రీ జయప్రకాశనారాయణగారిని కోయంబత్తూరులో కలుసుకొని వచ్చిన శ్రీయుతులు యం. బాలకృష్ణ (కన్వీనర్, ఆంధ్రసోషలిస్టు పార్టీ అడ్‌హాక్ కమిటి), చుండి జగన్నాథంగారలు ఇట్లు ప్రకటిస్తున్నారు:

శ్రీజయప్రకాశనారాయణగారిని అడ్‌హాక్ కమిటీ, తదితర సోషలిస్టు సహచరులతోకూడా మేము కోయంబత్తూరులో ఏప్రిల్ 18, 19 తేదీలలో కల్సుకొని రాష్ట్రపరిస్థితిని గూర్చి, పార్టీకి సంబంధించిన ముఖ్యవిషయములను గూర్చి చర్చించినాము.

పిదప, ఆంధ్రదేశంలో (ఇందులో రాయసీమ ప్రోగ్రాంకూడా వున్నది) వారి సంచార కార్యక్రమాన్ని పూర్తిచేసే విషయం మాట్లాడినాము. తప్పక త్వరలో ఆంధ్రదేశంలో తిరిగి పర్యటించెదమని వారు చెప్పినారు. తాము బొంబై తిరిగి వెళ్లగానే, తేదీలు నిర్ణయించి తెలియజేసెదమని చెప్పినారు. (శ్రీజయప్రకాశనారాయణ్‌గారి కోర్కెపై శ్రీ చుండి జగన్నాథంగారుతిరిగి అడ్‌హాక్ కమిటిలో చేరినారు.)

ఆస్ట్రియా చెల్లించవలసిన నష్టపరిహారాల విషయమై అంగీకారం

పాట్స్‌డాంలో అగ్రరాజ్యాల ఒడంబడిక రహస్యాన్ని వెల్లడిస్తూ బెవిన్ ప్రకటన

మాస్కో, ఏప్రిల్ 19: ఆస్ట్రియా నుంచి, విజేతలైన మిత్రమండలి రాజ్యాలు యుద్ధ నష్టపరిహారాన్ని రాబట్టుకో కూడదని వెనుక పోట్సుడాం ఒడంబడిక కుదుర్చుకొనే సందర్భంలో అగ్రరాజ్యాలు అంగీకరించాయని తెలుపుతూ, ఆ నాటిపోట్సుడాం ఒడంబడిక వెనకాలఉన్న రహస్య చరిత్రను, యివ్వాళరాత్రి అగ్రరాజ్య విదేశాంగమంత్రుల సమావేశంలో బెవిన్ బయటపెట్టాడు. ఆస్ట్రియా నుంచి తనకు రావాల్సిననష్టపరిహారం విషయమై యుగోస్లావియా ప్రతినిధి వాదిస్తున్న సందర్భంలోనే, యీ చరిత్రను బెవిన్ బయటపెట్టడం సంభవించింది.

"వెనుక పోట్సుడాంలో సోవియటు ప్రతినిధి ఒక ప్రతిపాదన సూచించాడు. ఆ ప్రతిపాదన ప్రకారం సోవియటు యూనియను, బ్రిటను, యునైటెడ్ స్టేట్సు యుగోస్లావియాల ప్రయోజనార్థం, ఆస్ట్రియా తన ప్రస్తుత ఉత్పత్తిల్లోనుంచే 1945 నుంచి ప్రారంభించి 6 ఏండ్ల వ్యవధిలోగా 25 కోట్ల డాలర్లు యుద్ధనష్ట పరిహారం క్రింద చెల్లించాలని సోవియటు ప్రతినిధి సూచించాడు. 1945 జులై 24 తేదీన సోవియటు ప్రతినిధి యీ ప్రతిపాదనను సూచించాడు. ఆ పిమ్మట యీ సోవియటు ప్రతిపాదన పరిశీలన నిమిత్తం పోట్సుడాంలో ఒక ఆర్థిక సంఘానికి నివేదించబడింది. కాని యీ ఆర్థిక సంఘం ఒక సమాధానానికి రాలేకపోయింది." అని బెవిన్ తెలియజేశాడు.

"ఆ తరువాత పోట్సుడాంలోనే సోవియటు ప్రతిపాదనను అగ్రరాజ్యాల విదేశాంగమంత్రులు చర్చించి తమ ప్రభుత్వాధినేతలకు నివేదించారు. ఆస్ట్రియానుంచి యుద్ధనష్టపరిహారం తీసుకోకుండా ఉండేందుకు యీ అధినేతలకు అంగీకరించ సిద్ధమైనట్లు అప్పుడు ప్రకటించబడింది. ఆస్ట్రియానుంచి నష్టపరిహారం గ్రహించనవని రష్యాగూడా ఒప్పుకొన్నది. ఇవన్ని రికార్డులలో ఎక్కాయి. ఇలా నిర్ణయం రికార్డులలో ఎక్కడంమూలంగా సోవియట్ తన పూర్వప్రతిపాదనను ఉపసంహరించుకొన్నట్లు తేలింది.

ఆస్ట్రియా సరిహద్దుల నిర్ణయసమస్య

బెవిన్ యీ చరిత్రను తెలియజేయడానికిపూర్వం, అగ్రరాజ్య విదేశాంగ మంత్రులు, ఆస్ట్రియా సరిహద్దులసమస్యపై చర్చ జరిపారు. ఇది ఆస్ట్రియా సంధి ఒడంబడిక ముసాయిదాలోని 5 వ నిబంధనకు సంబంధించిన సమస్య.

ఆస్ట్రియా సరిహద్దు భూభాగంపై యుగోస్లావియా కోరికలను, యివ్వాళ రాత్రి సమావేశంలో గూడా మాలటోవ్ బలపర్చడం, ఈ సరిహద్దుల నిర్ణయ సమస్యపై తొమ్మిక సమాధానానికి రాలేని కారణంగా దీనిని తమ డిప్యూటీలకు నివేదించడానికి, విదేశాంగ మంత్రులు తీర్మానించారు. ఆస్ట్రియా సరిహద్దులపై యుగోస్లావియాకు యెటువంటి హక్కులున్నాయో తెలియజేస్తూ యిందుకు సంబంధించిన డిప్యూటీలు సోమవారంలోగా సమగ్రమైన నివేదిక తయారుచేసి విదేశాంగమంత్రులకు పంపాలి. మాస్కో సమావేశపు ఎజెండాలోని మిగతా విషయాలపై తమ చర్చలను త్వరలో ముగించేందుకుగాను, రేపు ఉదయము సాయంత్రము గూడా సమావేశమవడానికి విదేశాంగ మంత్రులు నిర్ణయించుకొన్నారు.

ఆస్ట్రియా సరిహద్దుల నిర్ణయసమస్యతోబాటు, అగ్రరాజ్య విదేశాంగమంత్రుల సభలో ఇవ్వాళ యింకా కొన్ని విషయాలు చర్చింపబడ్డాయి. వీటిలో-ఆస్ట్రియాలో నివసిస్తున్న అల్పసంఖ్యాకవర్గాల ఆస్తిహక్కులు, విషయంఒకటి. ఆస్ట్రియా సంధి ముసాయిదాలోని ఈ నిబంధన, ఆస్ట్రియాలో యింకా నివాసమేర్పరుచుకు యూదు కాలనీకి సంబంధించినది.

పూర్వం యీ యూదులభుక్తంలో ఉన్న ఆస్తిని తిరిగి ఇప్పుడు వారికిచ్చివేయడమా మానడమా? లేక వారి ఆస్తిహక్కులను, ఆస్ట్రియా వెలుపలనున్న అల్పసంఖ్యాకుల ప్రయోజనార్థం వారికి బదిలీచేయడమా అన్న సమస్యపైనే చర్చ కేంద్రీకృతమైంది. చివరకు ఈ సమస్యపైన అగ్రరాజ్యాలమధ్య ఒకవిధమైన సమాధానం కుదిరింది. ఈ ఆస్తిని, ఆస్తిహక్కుల నాజీజానికి గురియై బాధపడ్డవారికి బదిలీచేయడంకంచిదని అంగీకరించారు.

1945, మే 8 తేదీనుంచి ఆస్ట్రియా సహాయార్థం, ఆక్రమితదేశాలు పంపిన సప్లైయిలకు పరిహారాన్ని రాబట్టుకోడానికి తమకుగల హక్కులను ఆక్రమితదేశాలు పరిత్యజించుకోవాలని అమెరికా ప్రతినిధి చేసినసూచనను బ్రిటను ఫ్రాన్సు దేశాల ప్రతినిధులు పునరుద్ఘాటించారు. ఆస్ట్రియా చెల్లించాల్సిన యుద్ధ నష్టపరిహారాలపై యివ్వాళ సమావేశంలో జరిగిన చర్చసందర్భంలో, యుగోస్లావియా ప్రతినిధి వాదిస్తున్న సందర్భంలోనే, యీ చరిత్రను బెవిన్ బయటపెట్టడం సంభవించింది.

"వెనుక పోట్సుడాంలో సోవియటు ప్రతినిధి ఒక ప్రతిపాదన సూచించాడు. ఆ ప్రతిపాదన ప్రకారం సోవియటు యూనియను, బ్రిటను, యునైటెడ్ స్టేట్సు యుగోస్లావియాల ప్రయోజనార్థం, ఆస్ట్రియా తన ప్రస్తుత ఉత్పత్తిల్లోనుంచే 1945 నుంచి ప్రారంభించి 6 ఏండ్ల వ్యవధిలోగా 25 కోట్ల డాలర్లు యుద్ధనష్ట పరిహారం క్రింద చెల్లించాలని సోవియటు ప్రతినిధి సూచించాడు. 1945 జులై 24 తేదీన సోవియటు ప్రతినిధి యీ ప్రతిపాదనను సూచించాడు. ఆ పిమ్మట యీ సోవియటు ప్రతిపాదన పరిశీలన నిమిత్తం పోట్సుడాంలో ఒక ఆర్థిక సంఘానికి నివేదించబడింది. కాని యీ ఆర్థిక సంఘం ఒక సమాధానానికి రాలేకపోయింది." అని బెవిన్ తెలియజేశాడు.

"ఆ తరువాత పోట్సుడాంలోనే సోవియటు ప్రతిపాదనను అగ్రరాజ్యాల విదేశాంగమంత్రులు చర్చించి తమ ప్రభుత్వాధినేతలకు నివేదించారు. ఆస్ట్రియానుంచి యుద్ధనష్టపరిహారం తీసుకోకుండా ఉండేందుకు యీ అధినేతలకు అంగీకరించ సిద్ధమైనట్లు అప్పుడు ప్రకటించబడింది. ఆస్ట్రియానుంచి నష్టపరిహారం గ్రహించనవని రష్యాగూడా ఒప్పుకొన్నది. ఇవన్ని రికార్డులలో ఎక్కాయి. ఇలా నిర్ణయం రికార్డులలో ఎక్కడంమూలంగా సోవియట్ తన పూర్వప్రతిపాదనను ఉపసంహరించుకొన్నట్లు తేలింది.

ఆస్ట్రియా సరిహద్దుల నిర్ణయసమస్య

బెవిన్ యీ చరిత్రను తెలియజేయడానికిపూర్వం, అగ్రరాజ్య విదేశాంగ మంత్రులు, ఆస్ట్రియా సరిహద్దులసమస్యపై చర్చ జరిపారు. ఇది ఆస్ట్రియా సంధి ఒడంబడిక ముసాయిదాలోని 5 వ నిబంధనకు సంబంధించిన సమస్య.

ఆస్ట్రియా సరిహద్దు భూభాగంపై యుగోస్లావియా కోరికలను, యివ్వాళ రాత్రి సమావేశంలో గూడా మాలటోవ్ బలపర్చడం, ఈ సరిహద్దుల నిర్ణయ సమస్యపై తొమ్మిక సమాధానానికి రాలేని కారణంగా దీనిని తమ డిప్యూటీలకు నివేదించడానికి, విదేశాంగ మంత్రులు తీర్మానించారు. ఆస్ట్రియా సరిహద్దులపై యుగోస్లావియాకు యెటువంటి హక్కులున్నాయో తెలియజేస్తూ యిందుకు సంబంధించిన డిప్యూటీలు సోమవారంలోగా సమగ్రమైన నివేదిక తయారుచేసి విదేశాంగమంత్రులకు పంపాలి. మాస్కో సమావేశపు ఎజెండాలోని మిగతా విషయాలపై తమ చర్చలను త్వరలో ముగించేందుకుగాను, రేపు ఉదయము సాయంత్రము గూడా సమావేశమవడానికి విదేశాంగ మంత్రులు నిర్ణయించుకొన్నారు.

ఆస్ట్రియా సరిహద్దుల నిర్ణయసమస్యతోబాటు, అగ్రరాజ్య విదేశాంగమంత్రుల సభలో ఇవ్వాళ యింకా కొన్ని విషయాలు చర్చింపబడ్డాయి. వీటిలో-ఆస్ట్రియాలో నివసిస్తున్న అల్పసంఖ్యాకవర్గాల ఆస్తిహక్కులు, విషయంఒకటి. ఆస్ట్రియా సంధి ముసాయిదాలోని ఈ నిబంధన, ఆస్ట్రియాలో యింకా నివాసమేర్పరుచుకు యూదు కాలనీకి సంబంధించినది.

పూర్వం యీ యూదులభుక్తంలో ఉన్న ఆస్తిని తిరిగి ఇప్పుడు వారికిచ్చివేయడమా మానడమా? లేక వారి ఆస్తిహక్కులను, ఆస్ట్రియా వెలుపలనున్న అల్పసంఖ్యాకుల ప్రయోజనార్థం వారికి బదిలీచేయడమా అన్న సమస్యపైనే చర్చ కేంద్రీకృతమైంది. చివరకు ఈ సమస్యపైన అగ్రరాజ్యాలమధ్య ఒకవిధమైన సమాధానం కుదిరింది. ఈ ఆస్తిని, ఆస్తిహక్కుల నాజీ

వైస్రాయి కార్యక్రమం

(1-వ పేజీ తరువాయి)

కొన్ని నెలలయినా పడుతుంది.

కాంగ్రెసు కార్యవర్గం రానున్న సమావేశంలో ఈ విషయాన్ని సమగ్రంగా సమీక్షించి దీనిపై ఒక తీర్మానం కూడా చేయవచ్చుననుకుంటున్నారు. సర్దార్ వల్లభాయ్‌పటేలు ఇవాళనే బొంబాయినుంచి ఇక్కడికి తిరిగివచ్చాడు. పటేలు నేటిరాత్రి రాజ్యాంగపరిషత్తు అధ్యక్షుడైన రాజేంద్రప్రసాద్‌గారితో దీర్ఘంగా మంతనాలు జరిపాడు.

బెంగాల్ రాష్ట్రాన్ని తక్షణమే విభజించడము ఆవశ్యకమని రాజప్రతినిధికి నచ్చజెప్పడంకోసం, డా॥ ఎస్. ముఖర్జీ, ఎన్ ఆర్. సర్కార్ కిరణ్‌శంకరరాయ్, డా॥ బి. సి. రాయ్‌గారలు ఆయనవద్దకు త్వరలోనే రాయబారం వెళ్లనున్నారు.

ముస్లింలీగు వైఖరిలో ఈ మణ్మాత్రమైనా మార్పురాలేదని అధికారవర్గాలు చెబుతున్నవి. కాంగ్రెస్ మున్ముందుగా పాకిస్తాన్ కంగీకరించాలనీ, బెంగాలు, పంజాబు రాష్ట్రాలలో విభజనకై జరుగుతున్న ఉద్యమాలను విరమింపజేయవలెననీ, ముందు ఇవి రెండు జరిగితే, ఆ తరువాత కాంగ్రెసుతో రాయబారాలు జరపడం విషయం ఆలోచిస్తామనీ, లీగు ఇప్పటికే తన పాతపదమే పాడుతోంది.

నెహ్రూ హెచ్చరిక

(1 వ పేజీ తరువాయి)

విభజించడం తప్ప వేరుమార్గంలేనేలేదు. పంజాబ్ విభజనజరిగితీరుతుంది. వంగ రాష్ట్రం విషయం కూడ అంతే.

"పరిషత్తు సంస్థానప్రతినిధుల ఎన్నిక పద్ధతి మాకునచ్చలేదు. కాని సంస్థానాలు కూడా పరిషత్తులో పాల్గొంటే పరిషత్తు పని కాస్త తేలికవుతుంది. కనుక మేము ఆ ఒడంబడికను అంగీకరించాం. మీరు ఆ ఒడంబడికను ఆమోదించాలని కోరుతూ ఉన్నాను.

"సంస్థానాధీశ్వరులు అందరూ జనతరగతికి చెందినవారుకాదు. కొందరు చేయవలసిన విధంగా పనిచేసి పరిషత్తులో పాల్గొనడానికి సమ్మతిని తెలియజేసినారు. వారు అభినందనీయులు. సాధ్యమైనచోటల్లా అడ్డంకులను కలిగిస్తూ తాబేలులాగా సాగుతున్నారు, కొందరు. పరిషత్తులో చేరడానికి హిరణ్యాక్షులవారాలు ఎన్నో కోరుతూ ఉన్నారు. ఈ దుకాణాదార్ తత్వం, ఈ బేరసారాలు సంస్థానాధీశ్వరులకు ఎలాంటి మంచీ చేయవు. ఇది చాలా సంకుచిత పద్ధతి. ఇందువల్ల సంస్థానాధీశ్వరులకూ, మిగతా భారతదేశానికీ శత్రుత్వం ఏర్పడుతుంది. భారతదేశంలో ఫిలైనంత ఎక్కువ ప్రాంతాన్ని దాస్యవిముక్తి చేయడమే మా ప్రస్తుత లక్ష్యం. దేశక్షేమంకొరకు ఒక్కొక్కప్పుడు యెంతో త్యాగం చేయవలసి ఉంటుంది. తమ సంస్థానాల రాజ్యాంగాన్ని తయారు చేయడానికి రాజ్యాంగ పరిషత్తులను ఏర్పాటు చేయమని తమ సంస్థానాధీశ్వరులను ప్రజాపరిషత్తులు కోరాలి.

"కేంద్ర పొలిటికల్ డిపార్టుమెంటు వారి వ్యవహారం ప్రమాదకరంగా ఉంది. అనేక సంస్థానాలను తప్పుదారిలో పెట్టకలిగింది. కేంద్ర ప్రభుత్వ సభ్యునిగా ఒక సంగతి మీకు చెప్పదలచినాను. ఈ పొలిటికల్ డిపార్టుమెంటు ఏమి చేస్తూ ఉందో మాకేమీ తెలియదు. పొలిటికల్ డిపార్టుమెంటు ఉద్యోగులు రహస్యంగానూ, విచిత్రంగానూ, పనిచేస్తూఉంటారు. వారి కార్యకలాపాలను బట్టి వారిదేశాన్ని ఒకటిరెండు ముక్కలుగా గాక వందల చెక్కలుచేయదలచినట్లు తెలుస్తుంది."

నవనగర్ జామ్‌సాహెబ్ లండన్ యాత్రనుగురించి మాట్లాడుతూ భారతదేశ భవిష్యత్తు లండన్‌లో నిర్ణయం అవుతుందని ఆయన అనుకుంటే ఆయన చాలాపొరపాటు పడుతున్నారని చెప్పవలసి ఉంటుందన్నారు.

కాశ్మీర్‌నుగురించిమాట్లాడుతూ "షేక్ అబ్దుల్లా కారాగారబద్ధుడై ఉన్నాడని అనుకున్నప్పుడల్లా సిగ్గుపడ్తాడు. కాశ్మీర్ నేడు నా హృదయంలో అగ్నిగుండం

మద్రాసు స్టోరాజదానికి సోల్ డిస్ట్రిబ్యూటరులు:
ఎం. కె. ఏ. అండ్ కో.
2/500, మింట్‌వీధి, జి. టి. మద్రాసు.

టెండరు

మద్రాసు గవర్నమెంటు—
ఎలక్ట్రిసిటి డిపార్టుమెంటు

రాజమండ్రి సబ్ స్టేషన్

(రాజమండ్రి, రైల్వే స్టేషనుకు దాదాపు 2 మైళ్లదూరము) వద్ద క్వార్టర్సు కట్టుటకు గాను, 21-5-1947 తేది సాయంత్రము 3 గంటల లోగా చేరులాగున, సీల్డు టెండర్లు దిగువ సంతకముదారుచే కోరబడుచున్నవి.

దిగువ ఆఫీసులలో రు 12/-లు చెల్లించిన మీదట టెండరు సెట్టులును రు 3/- లు చెల్లించినమీదట మొత్తముల బిల్లు (Bill of quantities) మాత్రము పొందవచ్చును.

(1) దిగువ సంతకముదారు.
(2) సూపరింటెండింగు ఇంజనీరు, ఆంధ్రా పవర్ సిస్టం, బెజవాడ.
(3) ఎక్జిక్యూటివు ఇంజనీరు, టి. ఎల్. సి. డివిజన్, ఏలూరు.

డిపార్టుమెంటల్ ఫారములో సకాలములోగా పంపని టెండర్లు గమనింపబడవు.

పి. యం. చెంగప్ప,
సూపరింటెండింగు ఇంజనీరు,
సూచ్‌ఖండ్ హైడ్రో ఎలెక్ట్రిక్ సర్కిల్,
వాల్తేరు పోస్టు.

టెండరు నోటీసు

డోను శ్రీ కన్యకాపరమేశ్వరి

ఎడ్యుకేషనల్ కమిటీ కరస్పాండెంటు వారికి 25-5-1947 తేది సాయంత్రము 5 గంటల లోపల యీ క్రింద నమోదించిన కట్టడములు కట్టుటకుగాను సీలు టెండర్లు పంపవలెను. సదరు టెండర్లు యిచ్చెవారికి యితర వివరములు కావలసినయెడల సదరు ఆఫీసులో తెలుసుకోవచ్చును.

(1) ఒక్కొక్క రూము 22' × 21' అడుగుల గల 3 క్లాసు రూములు వరండాతో సహా ఎస్టిమేటు మొత్తము రు 20,835-0-0
(2) 30' × 60' అడుగుల ఒక హాలు, పోర్టికో మూడువైపుల వరండాతో సహా ఎస్టిమేటు మొత్తము రు 27,122-0-0.
(3) 15 క్లాసురూములు ఒక్కొక్కరూము 22' × 21' అడుగుల గలవి పైరెండింటితో సంబంధించినవి. మూడు వైపుల వరండాతో సహా ఎస్టిమేటు మొత్తము ... రు 96,788-0-0.

S. K. P. High School,
Dhone, Kurnool Dt.

అమ్మకము

మావద్ద చెరకు గానుగులు,

మిషను గానుగులు, చమురుగాట్నములు, పప్పు గాట్నములు, మెల్లగ్లు, ఫైరుబార్లు, ఎక్సుపెల్లరుపాస్టులు, 22", 24", 25" పైజు ఫిల్టరు ప్రెస్సులు తయారుగానున్నవి.

వాటరు జాకట్లు, పిస్టనులు వగైరాలు, ఆర్డరు యిచ్చినచో సకాలములో తయారు చేసి యివ్వగలము.

ది నేషనల్ యింజనీరింగు వర్క్సు,
చోడె అప్పారావు; కాకినాడ.

కుష్ఠు బొల్లి

మచ్చరోగాదులకు మావద్ద గ్యారంటీ చికిత్సపొందుడు వివరములకు: యస్. సుబ్బారెడ్డి అండ్ కో., గోపాలపురం. తూర్పుగోదావరి (Via) కణుకు. M. S. M

ప్రజా శ్రేయస్కర విధానాలను కొత్తమంత్రివర్గం మార్చరాదు

తిరువూరుతాలూకా రాజకీయమహాసభలో ప్రకాశం, ఓబులరెడ్డిగార్ల ఉపన్యాసాలు

బెజవాడ, ఏప్రిల్ 16: కాంగ్రెస్ ప్రతిష్ఠకు భంగం కలుగకుండాఉండేందుకే నేను ప్రధాని పదవికి రాజీనామానిచ్చాను. వాస్తవానికి విశ్వాసరాహిత్య ప్రమేయం లేనేలేదు. తమ కిష్టమొచ్చిన మంత్రివర్గం ఏర్పాటు చేసుకోవడానికీ, తమ ప్రతినిధులు తమ అభిమతాలకూ యోగక్షేమాలకూ వ్యతిరేకంగా ప్రవర్తించినప్పుడు వారిని వెనక్కు రప్పించడానికీ ప్రజలకూ హక్కున్నది. కొలదికాలంలో నే కొత్త ఎన్నికలు రానున్నవి మళ్లీ వారందరూ మీ వద్దకు వచ్చి ఓట్లు అర్థిస్తారు. వారి నిజాయితీని గురించి ప్రశ్నించడానికి మీకు సర్వహక్కులూ ఉన్నాయి. ఇటీవలి పరిణామాలవల్ల ప్రజలకు చాలా హానికలిగింది.' అని శ్రీ టంగుటూరి ప్రకాశంపంతులుగారు మొన్నను తిరువూరు తాలూకా రాజకీయ మహాసభలో ప్రసంగిస్తూ అన్నారు.

శ్రీ పంతులుగారు తమ ఉపన్యాసంలో ఇంకా ఇలా అన్నారు: ప్రస్తుతమంత్రివర్గంవారి ప్రణాళికలనూ కార్యక్రమాలనూ నేను గమనిస్తూవున్నాను. ప్రజల హక్కులకు భంగం కలగకుండా జాగ్రత్త వహిస్తున్నాను. జమీందారీబిల్లు విషయంలో ఈ ప్రభుత్వం ఏమి చేయబోతున్నదో నాకు బోధపడడం లేదు. బిల్లును వాయిదా వేయడానికి వారు ప్రయత్నిస్తున్నారు. ఈ మంత్రివర్గం వీలు దొరికిన అన్ని విషయాలలోనూ పూర్వపు మంత్రివర్గ విధానాలను తిరగతోడడానికి ప్రయత్నిస్తున్నారు. ఉత్పత్తి వినియోగదారుల సహకారసంఘాలు అవుసర వస్తువుల సేకరణ, పంపిణీ విషయంలో చాలా బాగా పనిచేశాయి. ఈ పనిని తిరిగి ధనాఢ్యులయిన వర్తకులకు అప్పగించి, ప్రజలకు అన్యాయం చేయరాదు.

తర్వాత పంతులుగారు వస్త్రవిధానాన్ని గురించి ఇంతవరకు జరిగినది తెలిపి, భారతప్రభుత్వం కనక కరుళ్ళు వద్దనడానికి ఒప్పుకోకపోతే ఈ సమస్యను ప్రజలముందు పెడతానని, దానిమీద నిర్ణయం చేయవలసినది ప్రజలేనని అన్నారు. కొత్త మంత్రివర్గం కూడా ఇది గ్రహించాలన్నారు.

ఈసారి ఎన్నికలు వచ్చినప్పుడు యుక్తవయస్కులైన ప్రతియువకునికీ, యువతికీ ఓటు చేసే హక్కు వుంటుందనీ, అది ఎంతో కాలం లేదనీ ఒక్కసంవత్సరంలో వస్తుందనీ అప్పుడు ప్రజలు తమ పోరాటాల, త్యాగాలఫలితం పొందడానికి సంసిద్ధంగా వుండాలనీ అప్పటికి కొత్త వాతావరణం, కొత్త పరిస్థితులు ఏర్పడతాయనీ శ్రీ పంతులుగారన్నారు.

కొన్ని ప్రశ్నలకు ప్రత్యుత్తరాలిస్తూ, మాకు సంబంధించినంతవరకూ వీలైనంత త్వరలో జమీందారీలను రద్దుచేయడానికి మేము చేయగలిగినదంతా చేశాము. అన్ని విషయాలూ సవ్యంగా జరిగినట్లయితే అంతా పక్షంరోజులలో పూర్తి అయేది. కాని ప్రస్తుత రెవిన్యూమంత్రి మరో మార్గం అవలంబిస్తున్నట్లు కనపడుతోంది. జమీందారీల రద్దు విషయంలో చిల్లర చిల్లర శాసనాలు కాకుండా, జమీందారైతులకు, మలబార్ ఇత్యాది ప్రదేశాలలోని రైతులకూ అందరికీ ఒకేసారి ఒక శాసనం చేయాలని ఆయన అనుకొంటున్నాడు. ఈ విధానం వల్ల ఎంత ఆలస్యమవుతుందో విశదమే. జమీందారులు పెట్టే అభ్యంతరాలు, కలిగించే ప్రతిబంధకాలు ఎదుర్కొనవలసి వుంటుంది. అందువల్ల జమీందారీల రద్దు త్వరలో జరుగుతుందని అనుకోను.

అధ్యక్షోపన్యాసం

మహాసభకు ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ కందుల ఓబులరెడ్డిగారు, అధ్యక్షత వహించారు. వారు ఈ విధంగా ఉపన్యసించారు.

రెండు ప్రపంచ సంగ్రామాల అనంతరం సైతం రక్తపుటేరులు యెండిపోలేదు. పరిగడా నానాటికి పెల్లుబై ప్రవహించే సూచనలే కన్పిస్తున్నాయి.

ఈ యుద్ధాలన్నింటికి మూలకారణం పారిశ్రామిక విధానమే. గాంధీజీ "యంత్రాలు హింసాత్మకమైనవి" అని చక్కగా ఒక్కమాటలో వర్ణించాడు.

ఐతే యిక ప్రపంచశాంతికి, సర్వమానవకళ్యాణానికి మార్గాంతరం లేదా? అనుక్షణము యుద్ధభీతితో ప్రజలు అరచేతిలో ప్రాణాలు పెట్టుకొని జీవించవలసిందేనా?

కాదు; యంత్రపారిశ్రామిక నాగరికత హింసాత్మకమైనది గాన దానిస్థానే మానవకళ్యాణ దాయకమగు నాగరికత లేకపోలేదు. దానినే యుగపురుషుడు గాంధీజీ చాటుతున్నాడు. గ్రామీణ నాగరికత, ఆర్థిక స్వయంపోషకత్వము, అహింస, ప్రజాస్వామికములు ప్రపంచశాంతికి శ్రీరామరక్ష యంటున్నాడు. దోపిడి విధానమున కలవడిన పారిశ్రామిక దేశాలకు యీ నీతిసందేశం నెవికెక్కునా? కల్ల, పశుతుల్యమగు యంత్రపారిశ్రామిక నాగరికతా దేశాలకు నీతి గరపనిదే సుస్థిర ప్రపంచశాంతి సంస్థాపనామార్గానికి వారు రారు కావునే గాంధీజీ "ఆసియా స్వతంత్రం గానిదె ప్రపంచశాంతిపూజ్యం" అని చాటుతోన్నాడు. యీ ఒక్క పదంలోనే వుందిప్రపంచాన్నంతటినీ గిర్రునత్రిప్పివేయగల మహాశక్తి.

ప్రపంచాన్ని యీ యుద్ధమార్గమునుండి తప్పించి సన్మార్గం చూపగలశక్తిఆసియా దేశాలకే వుందని తెలుసుకున్నాం. ఆసియా దేశాలు రాజకీయార్థిక స్వాతంత్ర్యం పొందనిదే యిది సాధ్యంగాదనియు తెలుసుకున్నాం.

ఐతే ఆసియాదేశాలు తమ రాజకీయార్థిక స్వాతంత్ర్యాలను పొందుటెట్లు? ఏడు వందల సంవత్సరాల హింసాత్మకపోరాటం ఇర్లండుకు పరిపూర్ణ స్వాతంత్ర్యాన్ని యింకను చేకూర్చలేకపోయింది. కాని మహాత్ముని నాయకత్వాన గత 25 సంవత్సరాల అహింసా విప్లవ కార్యాచరణ ద్వారా స్వరాజ్యభవనం చెంతకు చేరుతున్నాం. యీ సత్యాగ్రహ పోరాటాలు, ఆగస్టు ప్రజావిప్లవము, అదేకాలమందు ఖండాంతరాలలో, దేశాంతరాలలో నేతాజీ నాయకత్వమున నడిచిన ఆజాద్ హింద్ మహోద్యమము, పీటన్నింటి ఫలితంగా బ్రిటిష్‌సామ్రాజ్య మూలస్థంభాలుగ యెంచబడిన మిలిటరీ, పోలీసు బలగాలలోనూ బయలుదేరిన స్వరాజ్యచైతన్యము, జాతీయ విప్లవతత్వము-యివన్నీ గూడ తక్కువ రక్తపాతంతో, హెచ్చు ఫలితాన్ని చేకూరుస్తున్నాయి దేశానికి.

పతితదేశాలు సామ్రాజ్యవాదాలను రాజకీయరంగంలో, ఆర్థిక రంగంలో రెండురంగాలలో యెదుర్కొనవలసి యుంది. యీ రెండు రంగాలలో జరుగు పోరాటము ఒకదాని కొకటి దోహదకరముగ వుండాలెగాని, దేనికది ప్రత్యేకంగాజాలవు. కాన సామ్రాజ్యవాదము కు స్వదేశ పంచమాంగదళం అనబడు మితవర్గము లభించకుండ, అన్నివర్గాలను పతితదేశాల జాతీయోద్యమం కూడగట్టుకొచ్చుకుంటూండాలి.

పతితదేశాల స్వాతంత్ర్యోద్యమంలో అన్నివర్గాలు కలిసిపోరాడినా, స్వాతంత్ర్య విప్లవంలో సంఖ్యాబలంవల్ల నేమి, శక్తి గల్గిన కారణమువనేమి, ప్రప్రధాన దోపిడి విధానముకు గురియౌతున్న కారణమున నేమి రైతులే ప్రధానభూమిక వహించుతూన్నారు. రైతులతోపాటు రైతాంగ వర్గమునకు చెందిన యితర వ్యవసాయిక ప్రజలు, వ్యవసాయ కూలీలు ప్రముఖ పాత్రనే నిర్వహించగలరు. కార్మికులు, యితర శ్రామిక ప్రజలుగూడ యీ పతిత ప్రజా విప్లవాలలో వీరోచితముగనే పాల్గొంటూరు.

ఐతే విప్లవఫలితాన్ని ధనిక వర్గాలు తస్కరించుటకై, యితర దేశాలలోవలె యీ దేశాలలోను ప్రయత్నించుటం అసహజంగాదుగాని అహింసాత్మక పోరాటాలద్వారా శ్రామికవర్గాల చైతన్యస్థాయి హెచ్చింది. యంత్ర నాగరికతా విధానముపై కల్గుతున్న అసహనభావం కలితంగానేమి, ప్రపంచమార్కెట్లు అసమాన మారకవిధానములపై జయప్రదముగ ధ్వజమెత్తుటలో తోడ్పడిన గృహపరిశ్రమలు పారిశ్రామిక వికేంద్రీకరణ, ఆర్థిక స్వయంపోషకత్వమువల్ల నేమి, పతితదేశాలలో జాతీయధనికవాదం శక్తివంతంగాజాలదు.

భారతజాతీయ విప్లవపక్షమైన కాంగ్రెసు పుట్టుక వృద్ధి క్రమానుగతములను పరికించుచో, కాంగ్రెసు యెన్నిక ప్రణాళికలు, తీర్మానాలు శ్రద్ధగ తిలకించుచో, కాంగ్రెసులో నానాటికి నవ్యసోషలిస్టు తత్వము, ధనికవాద వ్యతిరేకత హెచ్చుతూన్నట్లు స్పష్టమౌతూంది. కరాచీ ప్రాథమిక హక్కుల తీర్మానం. ఫైజుపూర్ రైతాంగ కార్యక్రమం, చారిత్రాత్మకమైన ఆగస్టు తీర్మానము మీరట్ ఆశయ ప్రకటనా తీర్మానము యివన్నీ కాంగ్రెసులోని నవ్యసోషలిస్టు తత్వమును ధృవపరుస్తున్నాయి.

జాతీయ, అంతర్జాతీయ పరిస్థితులవత్తిడి వల్ల బ్రిటిష్‌సామ్రాజ్యాధికారం యీదేశం నుండి వైదొలగుటకు సిద్ధమౌతున్నది. 1948 జూన్‌లోగా భారతదేశాన్నుండి వెళలిపోతామని అట్లీప్రధాని ప్రకటించాడు. స్వతంత్రభారతదేశమే అంతర్జాతీయంగా బ్రిటన్‌కు యెంతో లాభదాయకము, అవసరము. కావున ఆది చిత్తశుద్ధితో చేసిన ప్రకటనేయని భావించుదాం. దుర్బుద్ధితో చేయబడిన ప్రకటనగనే పరిణమించినా, సామ్రాజ్యాధికారాన్ని తరలగొట్టగలశక్తిని బలాన్ని, బలగాలను సమీకరించుకొని, ఆత్మశక్తికి తయారైవుంటాం. కావున యీ నాటినుండి జాతీయ విప్లవశక్తుల బలగాల సమీకరణకు శక్తిమేరకు కాంగ్రెసువాదులు, కాంగ్రెసుసంఘాలు, కాంగ్రెసుమంత్రులు గూడ యెకోన్ముఖముగ కృషిచేయాలి.

స్వాతంత్ర్య భానూదయం కానున్న ఈ శుభసమయమందే, దేశంలో ఐక్యత, శాంతి, భద్రతలు స్థిరపడుతూండవలసిందిపోయి, మతకలహాలు చెలరేగి, అంతఃకలహ పరిస్థితి పెంపొందుచుండు టెంతయు విషాదకరం.

ప్రజాశాంతి, ప్రజల ఆస్తిపాస్తులకు రక్షణ కల్గించుటలో యీ ప్రభుత్వ పోలీసు, మిలటరీ బలగాలమీదనే ఆధారపడిన ప్రయోజనం లేదు. సామాన్య పరిస్థితులలో యీ పోలీసులు శాంతి కాపాడగలరేగాని అసాధారణ పరిస్థితులలో సుసంఘటితులైన ప్రజలు, ప్రజాసేవకులే శాంతి, భద్రతలకు రక్షకావునే ప్రజాశాంతి భద్రతల సంరక్షణ భారంవహించిన జాతీయ కాంగ్రెసు దేశమంతటా కాంగ్రెసు సేవాదళముల నేర్పరచి, యువకులకు ఆత్మరక్షణ, శాంతి రక్షణలందు శిక్షణ నిస్తూన్నది. మనరాష్ట్రంలో కాంగ్రెసు సేవాదళం ఆఫీసర్ల శిక్షణ శిబిరం రాష్ట్రకాంగ్రెసు సేవాదళం బోర్డు యాజమాన్యాన, పశ్చాసాలో నిర్వహింపబడుతూన్నది. పూరూరు ప్రజారక్షణ సంఘాలు అన్నివర్గాల, కులాల ప్రతినిధులతో ఏర్పరచాలి ఈ విధంగా అటుసేవాదళాలు, యిటు ప్రజారక్షణ దళాలు పెంపొందించుకుంటూ, గ్రామశాంతి సంరక్షణా భారమును వహించవలసి యున్నది.

రాజకీయ స్వాతంత్ర్యం రానున్న ఈ సంధి సమయమందే రానున్న రాజకీయాధికారమును చేజిక్కించుకొనుటకు ఒకవంక ధనికవర్గాలు వేరొక వంక కార్మిక వర్గం పేరుతో స్వప్రయోజన రాజకీయ పక్షాలు యెన్ని ఎత్తుగడలైనా వేయవచ్చు. ఇంకొక వంక రాజకీయాధికారమును ఒక భాగంలోనైనా ఒక మతానికే ముట్టజెప్పుటకు లీగు ప్రయత్నించుతోంది. ఈ విధముగా రానున్న జాతీయ స్వాతంత్ర్యానికి బహుముఖంగా ఏర్పడనున్న ప్రమాదాల నుండి అఖండభారత స్వరూపాన్ని సంరక్షించుకుంటు రైతు, కూలీ ప్రజలకే రాజ్యాధికారం లభించేటట్లు చూడవలసిన బాధ్యత కాంగ్రెసు వాదులందరిపైనా వుంది. రాజ్యాధికార స్వీకరణకు రైతు, కూలీ ప్రజా వర్గాలకు తగిన శక్తి సంపన్నులుగ చేయవలసినవిధి మనందరిపైనా వుంది.

కావున యీ సంధికాలంలో కాంగ్రెసు వాదులపైవున్న యీ గురుతర బాధ్యతలను జయప్రదంగా శక్తివంతంగా, పటుతరంగా నిర్వహించాలంటే, యిన్నాళ్ళ కంటే, మరింత యెక్కువ ఐక్యత, పరస్పర సన్నిహితత్వము కాంగ్రెసు వాదులలో అత్యంతావసరం. కావుననే యీకష్టదశలో-కలసి వచ్చిన కాంగ్రెసువాదులు తమలో తాము పదవులకొరకుకీచులాడుకుంటూ, నామూషీ పోజాతాండడం అత్యంత విషాదకరము. అది కాంగ్రెస్ గౌరవ ప్రతిష్ఠలకే భంగకరము.

కాంగ్రెసు మంత్రివర్గాలు, కాంగ్రెసు సంఘాలు అన్యోన్యంగా, సోదరత్వంతో, ఏక ఆశయసాధనకు, ఏకోన్ముఖంగా, పురోగమించవలసిన ఆవశ్యకత యెంతేని కలదు.

కాంగ్రెసు మంత్రివర్గాలు అధికారంలోకి వచ్చి రావటంతో, కష్టాలన్నీ గట్టెక్కినట్లుగ యెంచారు ప్రజలంతా. కాంగ్రెసు మంత్రివర్గాలు ప్రజలు ఆశించినంతగా సేవజేయలేకవున్నాయి. ప్రజలలో ఒక విధమైన నిరాశ జనించుతున్నది. ఈ నైరాశ్యభావాన్ని కాంగ్రెసుమీదనే ద్వేషభావంగా క్రోపింపజేయుటకు కాంగ్రెసు వ్యతిరేక వర్గాలుండనే వున్నాయి. కావున కాంగ్రెసుసంఘాలు, కాంగ్రెసు మంత్రివర్గాలుగూడ యితోధికమైన చురుకుదనమును ప్రదర్శించాలి. బహుశః ప్రజాసమస్యల పరిష్కారంలో యెప్పటికప్పుడు ప్రజాభీష్టముల కనుగుణ్యంగా వ్యవహరించుకుంటూ, ప్రజల విశ్వాసమును చూరగొంటూండాలి. కాంగ్రెసు సంఘాలు ప్రజలు-ప్రభుత్వము మధ్య సంధాతలుగా, కాంగ్రెసు బలము, శక్తిని కాపాడు ప్రజాసేవకులుగా ఎప్పటికప్పుడు ప్రభుత్వ పాలసీలను, ప్రజలకు వివరించి తెల్పుతూ, కాంగ్రెసు వ్యతిరేకుల దుష్ప్రచారము నరికట్టుతుండాలి.

యెల్లరు తమ హక్కుల సాధనకు, పోరాటాల ప్రకటనకు పటుతరమైన, ఫలప్రదమైన మార్గము లన్వేషించగల్గారు. ఒక్క రైతాంగం మాత్రమే యింకనూ ఈ విషయమై రైతులలో విప్లవాగ్ని రగుల్కొంటూన్నది. కాని తమ విప్లవశక్తినంతా, తమ జాతీయ పోరాటమును నడిపించు నాయకసంస్థపై ప్రయోగించుటకిష్టగింపక ఇంతకాలం ఆర్థిక బాధలను సైతం సహించారు ఓర్పుతో. రైతుల సహన శక్తికి సైతము మితముంది. కావున రైతులలో యిప్పుడిప్పుడే తల యెత్తుతూన్న తిరుగుబాటు వ్యక్తంగాక ముందుగా కూలీ, ప్రజాపక్షపాతియగు మన కాంగ్రెసు, కాంగ్రెసు మంత్రివర్గాలు రైతాంగ అసంతృప్తిని తొలగించుటకు గట్టిచర్యలు గైకొనవలెను. ముఖ్యంగా ధాన్యాదుల ధరలనిర్ణయం, జమీందారీ, యినాందారీ, విధానముల నిర్మూలనము విషయంలోను, అత్యంత చురుకుదనమును సాహసమును కాంగ్రెసు మంత్రివర్గం ప్రదర్శించాలని విన్నవిస్తూన్నాను.

మన రాష్ట్రంలో కాంగ్రెసు మంత్రివర్గం యేర్పడి సంవత్సరం గాకముందే మంత్రులు మారవలసి వచ్చింది. మంత్రులెవరైనా అది కాంగ్రెసు మంత్రివర్గమే. వారనుసరించేది కాంగ్రెసు ఎన్నికలప్రణాళికనే. కావున నూతనముగ యేర్పడిన ఓమండూర్ మంత్రివర్గానికి గూడ ప్రజలు తగినంత వ్యవధినివ్వాలి. ప్రజాసేవా ప్రణాళికలు బయటపెట్టకముందే, వారిపై ధ్వజం సాగించటం తగదని విజ్ఞప్తి చేస్తున్నాను. నూతన మంత్రివర్గంగూడ తాము యెట్టి పరిస్థితులలో ప్రభుత్వాధికారము వహించినదీ గమనించి, మరీ తమ కార్యప్రణాళికలను కాంగ్రెసు సంఘాలతోడ్పాటుతో అమలుజరుప బూనుట శ్రేయస్కరము.

ఉత్పత్తి కొనుగోలు దారుల సహకార సంఘాలను యీ కొత్త మంత్రివర్గం రద్దు చేస్తుందను వదంతి తీవ్రముగవ్యాపించింది. పాత ప్రభుత్వం ప్రారంభించిన అనేక వుత్తమ ప్రణాళికలలో, వుత్తమప్రణాళిక యిదొకటి. ఐతే ఆ ప్రణాళికలోను, సంఘాల నిర్మాణంలోను, యిలరత్రాలోపాలు వుంటే వుండవచ్చు. కాని ఎలుకలమీదకోపంకొద్దీ యింటికి చిచ్చుపెట్టుకొనే వారెవరూ వుండరు. యీ సహకార సంఘాల ప్రణాళికను రాష్ట్ర మంతటికీ సమగ్రరూపంలో వీలైనంత త్వరలోనే వ్యాపింప జేయాలి.

ఇదేరీతి ప్రకాశం ప్రభుత్వం తలపెట్టిన ఖాదీప్రణాళిక గ్రామాభివృద్ధి ప్రణాళికలు ఇవన్నియు కాంగ్రెసు నిర్మాణ కార్యక్రమంలో ఒక్కభాగమే. వీటిని అమలు పరుపుటద్వారా దేశాన్ని స్వాతంత్ర్య పథమున ముందుకు నడిపించవలసిన ధర్మము ప్రతి కాంగ్రెసు మంత్రి, శాసనసభ్యునిపైనగూడ గలదు.

గ్రామాలలో ఇన్‌ఫార్మల్ రేషనింగు మాత్రమే వున్నందున, దీనిమూలాన ఖచ్చితంగా రేషన్, బియ్యము దొరకు నమ్మకం లేనందున, జిల్లాలోని యితర తాలూకాల నుండి రేషన్ ఆహార పదార్థాలు యథేచ్ఛగా తెచ్చుకోటానికి వీలు లేనందున, ప్రజలు బియ్యం దొరక్క కష్టపడుతున్నారు. బ్లాకుమార్కెట్‌లో బియ్యం కొని, మెట్టరైతులు రైతేతర ప్రజలు చాలా కష్టనష్టాలకు లోనౌతున్నారు. గుంటూరు జిల్లాలో యీ ఇన్‌ఫార్మల్ రేషనింగ్ విఫలమౌతున్నదని వార్తలు వస్తూన్నాయి. ధాన్యాదులకు గిట్టుబాటైన ధర లేనందున ప్రభుత్వ ధాన్యసేకరణ విధానంతో రైతులు సహకరించలేకపోతున్నారు. పరిస్థితి మరింత విషమించకముందే ప్రభుత్వం మేల్కొంచి, ధాన్యాదులకు న్యాయమైన కనీస ధర నిస్తూ, గ్రామాలలో శాసనబద్ధమైన రేషనింగైనా ప్రారంభించాలి, లేదా ఇన్‌ఫార్మల్ రేషనింగు తొలగించినా, వుంచినా జిల్లాలో స్వోపయోగార్థము యథేచ్ఛగా యితర తాలూకాలనుండి ధాన్యం తెప్పించుకొనే అవకాశం కల్గించాలి. హెచ్చుతున్న కాటక ప్రమాదం, గొంగ మార్కెట్ దోపిడిని యిట్లు కొంతగానైన అరికట్టవచ్చును.

ప్రకటన

కొత్తపేటలో (తూర్పుగోదావరి జిల్లా) మా ఆంధ్రదినపత్రిక, సచిత్ర వారపత్రిక, భారతి మాసపత్రికలను వారి స్వంతబాధ్యతపై విక్రయించుటకు శ్రీ ఎ. భగవంతరావు గారిని 19-4-47 తేదీనుండి మా న్యూస్ వెండరుగా నియమించియున్నాము.

* * *

కనిగిరిలో (నెల్లూరు జిల్లా) మా ఆంధ్ర దినపత్రిక, సచిత్ర వారపత్రిక, భారతి మాసపత్రికలను వారి స్వంతబాధ్యతపై విక్రయించుటకు శ్రీ జి. సాంబశివ రావుగార్ని ది 19-4-47 నుండి మా న్యూస్ వెండరుగా నియమించియున్నాము.

మేనేజరు.

పూవు మీ అదృష్టమును తెలుపగలదు.

జ్యోతిశ్శాస్త్రము. అందకార జగత్తుకు సూర్యునివంటిది నిత్యముదూరుచున్న యీ జగత్తునందు మీ భవిష్యత్తును తెలిసికొనగోరినచో, మీరు మిక్కిలిగా ప్రేమించెడి పూవు పేరును మీ పూర్తి అడ్రెసు కార్డుమీద వ్రాసివంపుడు. మేము, వచ్చే 12 నెలలలో మీకు సంభవించెడు ఫలితములను అనగా మీ లాభము, నష్టములు, ఉద్యోగము - వ్యాపారము, ఐదిలీలు, భార్య - పిల్లలు - ఆరోగ్యము - వివాహము, వ్యవహారపుచిక్కులు, పరీక్షవిజయము లాదరీ, మున్నగునవి నెలలవారీగా రూ 1-4-0 కు మాత్రమే - తెలుపగలము. దుష్టగ్రహబాధలు తొలగు నుపాయములనుగూడ తెలుపగలము. మీ ఫలితములు సరిగా లేకపోలే మీ సొమ్ముకు రెట్టింపువావకు చేయబడును. అబద్ధమని ఋజువుచేసినవారికి రూ 100, చెల్లించుటకు పూచీయిచ్చుచున్నాము. దయచే మీ చిరునామాను అంగ్లములో వ్రాయుడు. 6 (2-7)

Prof. BENGAL MESMERISM HOUSE (A.P.M.) HOSHIARPUR.

కంట్రోల్ రేటుకు తక్కువ ఖరీదులో
యు. ఎస్. ఎ. తదితర రకాల ఫౌంటెన్ కలాలు

మేలురకం యు. ఎస్. ఏ. ఫౌంటెన్ కలాలు అనేక డిజైనులలో, నాన్-కరోసివ్ గోల్డు ప్లేటెడ్ పాళీలు కలవి రు 4/8; శ్రేష్ఠమైనది రు 5/8; 14 క్యా॥ గోల్డుపాళితో రు 7/-లు; సాలిడ్ గోల్డు పాళితో రు 10/-లు; మేలురకం రు 12/-లు స్వాక్ పెన్ రు 13/-లు; మేలురకం రు 19/-లు; ఇంకా ఎవర్ షార్పు కలాలు గోల్డు క్యాపుతో రు 45/-లు; జీవితకాలం పనిచేసేవి రు 24/-లు. కొంతకాలం పనిచేసేవి రు 18/-లు. ఏ ఆరుకలాలకైన అంతకు యెక్కువకైనా ఆర్డరు పంపితే 12½% కమీషను. అదనపు పాళీలు రు 0-8-0. మేలురకము 14 క్యా॥ రు 1-4-0 లు సాలిడ్ గోల్డు పాళి రు 4-8-0 పోస్టేజి, ప్యాకింగు రు 0-10-0 వేరు.

PIONEER WATCH CO., Post Box No: 11428, Calcutta.

బ్రిటిష్ ఇండియా స్టీమ్ నేవిగేషన్ కంపెనీ
లిమిటెడ్

ఎస్. ఎస్. "బాంద్రా" ది 26 ఏప్రిల్ 1947 తారీఖున విశాఖపట్టణము నుండి రంగూన్‌కు బయలుదేరును. కావిన్ ప్యాసింజరులకు సరిపోవు వసతి తక్కువ కాబట్టి, వెళ్లదలచుకొన్న ప్రయాణీకులు ముందుగా సీట్లు రిజర్వేషను నిమిత్తం ఈ దిగువ పేరుకు దరఖాస్తు పెట్టుకోవలెను.

ది కోరమాండల్ కంపెనీ లిమిటెడ్.,
ఏజెంట్సు, విశాఖపట్టణం.

BOERICKE & TAFEL'S
(America)
హోమియోపతిక్, బయోకెమిక్
ఔషధములు — పుస్తకములకు
డైరెక్టు యింపోర్టర్లు:
రామకృష్ణ హోమియో స్టోర్సు, బెజవాడ.

కూడబెట్టవద్దు

కూడబెట్టడం స్వార్థమైనపని. అది అస్వాభావికమూ, కృత్రిమమూ అయిన లేమిని కలిగించి, గరళను పెంచివేసి ఇబ్బంది ఏమాత్రమూ పడలేనివారికి బాధ కలిగిస్తుందిముఖ్యంగారోజూ కావలసిన 501 సబ్బువంటి ముఖ్యవస్తువులలో.



501 సబ్బులు

ది తాతా ఆయిల్ మిల్స్ కంపెనీ లిమిటెడ్.

కేట్లాగు ఈనాము

వ్యాపారస్థులకు ధారాళమైన కమీషన్ ఇవ్వబడును. మా వద్ద పలుదేశములైన అసలు రంగూన్ కమలములున్ను ఎగుమ, స్పైట్లా గాట్లున్ను పరమైన ధరకు దొరుకును.

ORIGINAL
ఒరిజినల్
జ్యోతి & సన్‌బ్రైయిట్ డైమండ్సు
JOTHI & SUNBRIGHT DIAMONDS.
కె. అళగియ మణవాళన్ శెట్టి & కో,
అసలు రంగూన్ కమలములు తయారుచేసేవారు.
మరియు గ్యారంటీయైన నగలున్ను దొరుకును.
పెద్ద బజారు. తిరుచినాపల్లి

ప్రకటనలు

స్టానునుండి "6 అం, 8 అం లేతుపు 4½ll 6½ll ఇనిపెడే కేసులు; 16అం 20అం 2 అంలి పేపరు; 6అంలిల శాండ్-సా మెషీను; 7/8", 1", 1¼"ల స్క్రీ ల్ంగ్ మెషీనులు, 8 అ॥ ప్లానర్లు; డాగ్ మరియు వెల్డు సెంటరింగ్ గానుగల" దొరకును.

Hindusthan Machinery Corpn., Post. Box. No. 89(3, Calcutta 13.

మంచి అమెరికన్ ఫౌంటెన్ కలాలు

దాదాపు కోసివి గోల్డు క్లేజెడ్ పాయింటు నాణ్యపు పెల్పు పిల్లింగు ఒక్కొక్కటి రు. 4/-పోస్టేజి 1 అణాలు అదనము పూర్తి సొమ్ము పంపుడు.

కాయినాన్ ట్రేడింగ్ కంపెనీ, 23, సుబ్రమణ్యముదలియారు, పెరంబూరు పోస్టు, మద్రాసు

ఉబ్బసము

ప్రసంగ ఖ్యాతిగాంచిన "లక్ష్మణయతి" ఉబ్బసమును ఒక మోతాదులోపోగొట్టును. 5 5-47 పూర్తిమనాడు తీసుకోవలెను. జాబులు ఇంగ్లీషులో వ్రాయుడు.

MAHATMA SREE JANAKI SEWASHRAM P.O. CHITRAKOT, U. P

నపుంసకత్వం పోగొట్టుకోండి

(గవర్నమెంటు రిజిస్ట్రేషన్)

రంగులతో కాదు. మా ఆయుర్వేదీయ పరిపుష్టి తైలము మీ కెల్లజుట్టును, స్వాభావికమైన నల్ల దనమునుగలదిగా జేసి, మరల నెన్నటికి తెల్లబడకుండచేయును. మెదడు దౌర్బల్యమును చిరాకు తలనొప్పి-మున్నగువానిని కుదర్చును. దృఢ పాటవమును పెంపొందించును. నమ్మకపడలేవో, మీ పొమ్ము వాపసు చేయుట కు పూచీ కాదా తెరవినచో వెల రు 2-8-0 ఇంకను మెక్కువగా నెరిస్తే 3-8-0, అంత నెరిస్తే 5-0-0

Dr. Pakshab Aushdhalaya P. O. Kairi Sara (Gaya)

ఆరోగ్య మందిరము

సర్కస్ మైదానము, గవర్నరుపేట - బెజవాడ.

ఇచ్చట రోగులు నివసించుటకు చక్కని వసతులు గలవు. భిషగ్రత్న డా॥ ఆచంట లక్ష్మీపతి, బి. ఎ. ఎం బి బి. యం. గారు యీ నెల 25-వ తేది శుక్రవారము మొదలు 30-వ తేది బుధవారమువరకు యిచ్చట రోగులను పరీక్షించి సలహా నిచ్చెదరు.

బెజవాడ 18-4-47. } వివరములకు : సర్వాధికారి.

పంచదార

పంచదారకు బదులుగా "సుగరైన్ టాబ్ లెట్స్" వాడండి. ఒకటిన్న ఒక గ్లాసెడు పానీయమునైనను తీపి తరయము. డెయ్యి బిళ్లల సీసా రు 8/-లు పోస్టేజి, ప్యాకింగు ఉచితము. జాబులు ఆంగ్లీషులో వ్రాయవలెను.

The Red Star Chemical Works Manufacturers of SodaWater essences, Face Powder etc. 63, Princess Street, Bombay 2.

కొబ్బెర, కొబ్బెర నూనె నిరాటంకముగా దొరకుతుంది. కావలసినవారు ఆపర్ అండ్ కో, జనరల్ మర్చెంట్సు కాలికట్ కు గాని, బడగరాకు గాని, మద్రాసులో గోవిందప్ప నాయకన్ ఏజెంటుకి గాని వ్రాయండి.

కావలెను

చౌకరకపు సిగరెట్లు, నిప్పుపెట్టెలు, సబ్బులు, తలనూనెలకు ఏజెంట్లు కావలెను. మచ్చులకు, మరకులకు, 1947-వ సం॥పు ఉచితక్యాలెండరుకు వ్రాయుడు:

FEDERAL INDUSTRIES, No 330, Lahore. 2 (2-33)

మీ లివరునందలి పిత్తమును ప్రకోపింప చెయ్యండి-

రసభస్మం వాడకుండా చెయ్యండి— అప్పుడు మీరు ఊదయాన పక్కమీంచి అతి ఉత్సాహంగా దూకుతూంటూ లేస్తారు.

ప్రతిదినం మీ లివరు 24 ఔన్సుల పిత్తరసాన్ని పేగులలోకి ధారాళంగా పంపేదుకూ, మీకు చురుకుతనం కలిగించేందుకూ చిరకాలంగా ఉన్న ఈ కార్టర్సు లిటిల్ లివర్ మాత్రలు ఉపకరిస్తవి. నేడొక ప్యాకేజి తెప్పించండి. సేవించవలసిన విధంగా సేవించండి. పిత్తం ధారాళంగా ప్రవహింపజేసేందుకుపటువైనది. కార్టర్సు లిటిల్ లివరుమాత్రలు కోరండి.

No B 32

భాషారాష్ట్ర తీర్మానం

మద్రాస్ అసెంబ్లీ చర్చ

మద్రాస్, ఏప్రిల్ 19: రాష్ట్ర అసెంబ్లీలో తిరిగి భాషారాష్ట్ర తీర్మానముపై చర్చ జరిగింది. ఉదయం ముత్తయ్య చెట్టి మూడ్, అబ్దుల్ హమీద్ ఖాన్, యన్. యస్. వరదాచారి, పిఠాపురం యువరాజా, తెన్నేటి విశ్వనాథంగార్లు మాట్లాడారు. (వీరి ప్రసంగాలు నిన్నటి పత్రికలో ప్రకటింపబడినవి.)

భోజనానంతరము సభవారు సమావేశమైనపుడు మంత్రుల బెంచీలన్నియూ ఖాళీగానుండెను. 5 నిముషములు తర్వాత కె. మాధవమీనన్, ఎ. బి. షెట్టిగారలు వచ్చిరి.

ఆర్. సుబ్బయ్యర్ గారు అసెంబ్లీ నియమాలలో 51 వ వివరం స్వదేశసంస్థానములను గురించి చర్చించు హక్కును నిషేధించదనిరి. విమర్శకు సమాధానమిచ్చువారు సభలో లేనందున స్వదేశ సంస్థానములను విమర్శించరాదనిమాత్రమే నిర్ణయించినట్లు స్పీకరు కిప్పిరి.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లుగారు తమ ఉపన్యాసమును కొనసాగించుచూ తీర్మానమును ప్రతిపాదించిన సభానాయకులు లేరని సూచించిరి ఈ విషయమును సభానాయకునికి తెలియపరచెదమని స్పీకర్ చెప్పుచుండగా సభానాయకులు డా॥ సుబ్బరాయన్ వచ్చిరి.

శ్రీ వెంకటేశ్వర్లుగారు భారతదేశంలో ఒకటిలేక రెండు జాతులు గాక అనేక జాతులున్నవని, ఆంధ్రులొక ప్రత్యేకజాతి. రాజ్యాంగ నిర్మాణము పట్ల అన్నిజాతుల ప్రజలు తమ తమ అభిప్రాయములను ప్లెబిసైట్ ద్వారా తెలుసుకొనవలెనన్నారు. మనదేశములో రాష్ట్రవిభజన భాష ఆధారంపైగాక జాతిభిన్నత ఆధారంపై జరగవలెను. రాష్ట్రములు విధింపబడినప్పటికి అట్టి విభజన వివిధపక్షములమధ్య సహకారములేనిదే సార్థకము కాజాలదనిరి. స్వదేశసంస్థానముల సమస్య పరిష్కరింపబడనిదే భాషాప్రయుక్తరాష్ట్ర విభజన సాధ్యపడదనిరి. ముస్లిం లీగ్ సభ్యులు ఇప్పుడు తీర్మానమును ప్రతిఘటించినప్పటికీ వారు సూత్రమును అంగీకరించిరి. ముస్లింలీగ్ సంస్థను భాషాప్రయుక్త విభజన చేసిరి.

సరిహద్దు నిర్ణాయక సంఘము వెంటనే నియమింపబడవలెననిరి. మద్రాసు నగరం ఏ రాష్ట్రమునకు చెందవలెనో వివాదగ్రస్తమైన విషయం. ఈ వివాదములన్నీ పరిష్కరింపబడవలెను. ఆంధ్రరాష్ట్రము ప్రత్యేకింపబడినప్పుడు ఇట్టి నగరము లనేకములను నిర్మించుకొనగలరు.

మహబూబ్ అలీబేగ్ గారుపన్యసించుచూ ఆంధ్రరాష్ట్ర విభజనకై శ్రీ కొండా వెంకటప్పయ్య పంతులుగారి తీర్మానమును అప్పుడు బలపరిచినమాట వాస్తవమేనని. అప్పటి తమ ఉపన్యాసములోని కొంత భాగమును చదువుచు ముస్లింలకు సంబంధించినది రాష్ట్రవిభజన సమస్యకాదనీ, అల్పసంఖ్యాకుల స్వత్వముల రక్షణమనీ చెప్పిరి. ప్రస్తుత ప్రజాపరిషత్తులో అల్పసంఖ్యాకులైన మహమ్మదీయులు పాల్గొనుటలేదు. అందువల్ల ప్రజాపరిషత్తుకు సూచనచేయు ఈ తీర్మానమును బేగ్ గారు బలపరచజాలరు.

జస్టిస్ పార్టీ ప్రభుత్వములో నున్నప్పుడు ప్రస్తుతపు సభానాయకులు ఆపార్టీలో ఒక ప్రముఖనాయకులు. ప్రత్యేకాంధ్రరాష్ట్రంయోగన అప్పుడు ఎందుకు వచ్చినది? (డా॥ సుబ్బరాయన్ ప్రశ్నార్థకంగా చూచిరి) రాష్ట్రధనమంతయు తమిళదేశంలో వ్యయపరచబడింది. ఆంధ్రులకు అనేకవిధముల అన్యాయము జరిగినది ప్రభుత్వం ఏదిచేసినను చిత్తశుద్ధితోచేయవలెను. స్పీకర్ గారు ఆంధ్రుల చిక్కట్లను ఇక్కడ ఏకరువుపెట్ట నవసరం లేదనిరి. కాని అది అప్రస్తుతము కాజాలదని బేగ్ గారు అనిరి. ప్రభుత్వమును ముఖ్యముగా నిర్వహించినది ఆంధ్రులైనప్పటికీ అప్పుడు అధికారమంతయు తమిళులదే. ఆంధ్రులకది నచ్చలేదు. ఇట్టి సందర్భమున ఆంధ్రరాష్ట్రనిర్మాణమునకు మహమ్మదీయుల కభ్యంతరం లేకపోయింది. రాష్ట్రపాలన నిమిత్తమే కేవలం తీర్మానించినట్లయిన ఇప్పుడుకూడా అభ్యంతరం ఉండజాలదు. కాని మహమ్మదీయులకు అగౌరవకరమైన పనులకు అభ్యంతర పెట్టవలసియున్నది. ప్రజాపరిషత్తుకు సూచించుట మహమ్మదీయులకు హితవుండదు.

మంత్రివర్గంలోనే ఆంధ్రులకు తమిళులకు విభేదము లున్నట్లు శ్రీప్రకాశంపంతులుగారు చెప్పిరి. ఇది చాలా క్లిష్టపరిస్థితి. ఆంధ్రులు ఇతరు లంగరికంటె ఉత్తమదేశభక్తులు. రాష్ట్రవిభజనను వాయిదా వేయదలచినట్లు అధికారులు, కాంగ్రెసు అధిష్ఠానవర్గంవారు ఆంధ్రులకు చెప్పిరి. స్వరాజ్యం నిమిత్తం వారట్లు ప్రవర్తించిరి. ముస్లింలీగ్ సభ్యులు తీర్మానమును ప్రతిఘటించుట రాష్ట్రవిభజనకు గాదనీ ప్రజాపరిషత్తుకు సూచించుటవల్ల ననీ బేగ్ చెప్పిరి.

అల్పసంఖ్యాకులపట్ల కాంగ్రెసు ఉదర్భావంగా ప్రవర్తించుటలేదని తెలుసుననిరి.

టి. టి. యం. విల్సన్ గారు యీ తీర్మానాన్ని బలపరుస్తూ యీ విధంగా చెప్పిరి. ఏ పార్టీవారేగాని ప్రజాభిప్రాయమును తమ యభీష్టానుసారంగా ఎల్లప్పుడూ బంధింపజేరు. ప్రజాపరిషత్తునుగాని బ్రిటిష్ క్యాబినెటు ప్రకటనలనుగాని ముస్లిములు ఆక్షేపించినంతమాత్రంతో ఏమి ప్రయోజనం. మనం ఊరక పాకిస్థాన్ మున్నగు నాదనలను మనస్సున నుంచుకొని యీ భాషారాష్ట్ర సమస్యను పరికించినయెడల ప్రయోజనం లేదు. ప్రజల భాష సంస్కృతిపై ఆధారపడు విభజన జరగడమే ప్రధానమైన విషయం. ఏ దేశమునగాని, ఏ ప్రాంతంలోగాని ప్రజల స్వయంనిర్ణయాధికారమే యీ విషయాలన్నిటిలో ముఖ్యంగా నెరవేరవలెను. ఈ సిద్ధాంతమనుసరించే భాషారాష్ట్రాలు ఏర్పడుటకు ప్రయత్నం జరుపవలసియున్నది. ముస్లిములు ప్రత్యేక జాతియనే వాదన ఒప్పుకొన్నప్పటికీ వారు వేరుగా చీలిపోయి ప్రత్యేకంగా పాకిస్థాన్‌ను ఏర్పరచుటకు తెగిన తగవుణం యింకా రాలేదని అనుకొంటున్నాను. ముస్లిములు యీ తీర్మానమును ప్రతిఘటించినమాత్రాన క్రైస్తవులు తీర్మానానికి ప్రతికూలురుకారు. అందువల్ల యీ తీర్మానమును నేను హృదయపూర్వకముగా బలపరుస్తున్నాను.

విల్సన్ గారి ఉపన్యాసం ముగిసిన తోడనే సభానాయకుని కోరికపై యీనాటి సభ సాయం 4 గంటలవరకు మాత్రమే జరుగుననియు భాషారాష్ట్ర తీర్మానం సోమవారంనాడు తిరిగి సాగుననియు స్పీకరు ప్రకటించెను.

ఈ విషయం ముఖ్యమైనది కావున మాట్లాడదలచుకొన్న సభ్యులందరికీ అవకాశం యివ్వవలెనని ప్రతిపక్షనాయకుడు మహ్మద్ ఇస్మైల్ గారు కోరిరి.

శ్రీ కె. మాధవమీనన్ గారు ఉపన్యసించబోవుంటగా పోకర్ సాహెబ్ గారు మీనన్ గారు కౌన్సిల్ సభ్యులు మాత్రమేననీ, మంత్రిఅధికారములో మాత్రమే ఉపన్యసించ తగుదురనీ ఈ తీర్మానంపై వారు కౌన్సిల్‌లో మాత్రమే ఉపన్యసించవచ్చుననీ చెప్పిరి. కాని చట్టంకింద మాధవమీనన్ గారు ఉపన్యసించుటకు అభ్యంతరంలేదనీ స్పీకర్ చెప్పిరి. డా. సుబ్బరాయన్ గారు శాసనసభ్యులు కారనీ వారు ఎసెంబ్లీకి ఎన్నుకొనబడుదురో కౌన్సిల్‌కు అన్నుకొనబడుదురో, తెలియనందువల్ల అసలుతీర్మానమే సక్రమము కాదేమో అని సలాంగారు ప్రశ్నించిరి. కాని మంత్రిగా ఉన్నందువల్ల ఇది సక్రమమేనని స్పీకర్ చెప్పిరి.

శ్రీ మాధవమీనన్ గారుపన్యసించుచూ ఆంధ్రులుమాత్రమే ప్రత్యేకరాష్ట్రమును కోరినట్లు బేగ్ గారు చెప్పుట సరికాదనిరి. ఐక్యకేరళ రాష్ట్రమునకు తాము ఆందోళనలో పాల్గొనినమాట వాస్తవమే, ఇప్పుడుకూడా ఐక్యకేరళమునకు వారు సుముఖులే. అయితే ఈలోగా కొన్ని అడ్డంకులున్నవి. శ్రీ వరదాచారి గారు ఆంధ్రరాష్ట్ర మిప్పుడు నిర్మించబడవచ్చుననీ, కేరళ, కన్నడరాష్ట్రములు తరువాత నిర్మించబడవచ్చుననీ చెప్పుట సరికాదు. కొచ్చిన్ సంస్థానం మలబారులో ఒక తాలూకా అంతమాత్రమే ఉన్నది. కాని ఆ సంస్థానం అత్యున్నతదశలో నున్నది.

విద్య, పరిశ్రమలు మొదలైనవానిలో కొచ్చిన్ సంస్థానం బ్రిటిష్ ఇండియాకంటె వృద్ధిలో నున్నది. అందువల్ల కేరళరాష్ట్రం చిన్నదగుటవలన వృద్ధి చెందజాలదని చెప్పుట సరికాదు. కేరళరాష్ట్ర నిర్మాణమునకు జాగు అవసరం లేదు.

కేరళరాష్ట్రంలో హిందువులు మహమ్మదీయులు అతిసఖ్యతతో నివసించుచున్నారు. అందువల్ల ఆరాష్ట్రమును ముస్లీంలీగువారు మాప్లాస్థాన్ అని పిలువదలచుచోట్ల అభ్యంతరం లేదు.

లీగ్ సభ్యులు ఒకరోజున శాసనసభ నుంచి లేచిపోయినప్పటికీ కొన్ని శాసనములను ఈసభ మంజూరుచేసినది. అందువల్ల లీగ్ సభ్యులు హాజరు కానందున శాసనము జరగలేదనజాలరు. అట్లే ప్రజాపరిషత్తును వారంగీకరించక పోయినప్పటికీ దాని అస్తికతపోజాలదు. 1935 చట్టాన్ననుసరించి సింధు ఉత్కళరాష్ట్రములు నిర్మింపబడినవి. ఇప్పుడే సరిహద్దు నిర్ణాయక సంఘము నియమింపబడవచ్చును. ప్రత్యేక రాష్ట్రముల నిర్మాణముకూడ జరుగవచ్చును, అట్టి నిర్మాణమునకు ఎట్టి అభ్యంతరము ఉండజాలదు.

మహమ్మద్ హుస్సేన్ ప్రజాపరిషత్తు లేనేలేదని చెప్పుచూ ఈ తీర్మానం అసలు ప్రతిపాదించనే రాదనిరి.

నాలుగుగంటలపుడు సభ ముగిసి సోమవారంనాటికి వాయిదా వేయబడినది.

కొండజాతుల విచారణసంఘం రద్దు

మదరాసు, ఏప్రిల్ 19: ప్రకాశం ప్రభుత్వంవారు నియమించిన కొండజాతుల యోగక్షేమ విచారణ సంఘాన్ని యీ ప్రభుత్వంవారు రద్దుచేసినట్లు యాధిగ తెలియుచున్నది. నేడు జరిగవలసిన కమిటీ [illegible]

చేనేత పనివారి కూలీ నిర్ణయం

పారిశ్రామికుల ప్రతినిధుల విమర్శ

మద్రాస్, ఏప్రిల్ 17: రాష్ట్ర చేనేత మజూరి నిర్ణయసంఘములోని చేనేత ప్రతినిధులు శ్రీయుతులు దామర్ల రమాకాంతరావు, డా॥ కె. ఎస్. గోపాలస్వామి, మాచాని సోమప్ప, మేరువ వెంకటసుబ్బయ్య, కొన్నాదుల రామకృష్ణ, రాష్ట్రీయ నూలు సలహాసంఘ సభ్యులును, రాష్ట్రచేనేత సహకారసంఘ ఉపాధ్యక్షులును శ్రీ ఇనుముర్తి వీరభద్రరావు, రాష్ట్రీయనూలు సలహాసంఘ సభ్యులు శ్రీ డి. కె. వర్మ, రాష్ట్రచేనేత కాంగ్రెస్ కార్యదర్శులు శ్రీయుతులు ప్రగడ కోటయ్య, కాశిన బసవరాజు గార్లు చేనేత మజూరి నిర్ణయాలపై అసమ్మతిని వెల్లడిస్తూ ఇలా సంయుక్త ప్రకటన చేస్తున్నారు.

ఏప్రిల్ 16 తే జరిగిన రాష్ట్ర చేనేత మజూరి నిర్ణయసంఘమువారు చేనేత వారి మజూర్లు నె 20 రు నూలు కు లడ్డీకి రు. 1-2-8 చొప్పునను, అంతకు పైబడిన నెంబర్ల నూలు కు లడ్డీకి రు 1-0-0 చొప్పునను మజూర్లు నిర్ణయించారు. ఈ మజూర్లవలన మగ్గానికి నెలకు రు 27/ల చొప్పున మజూరి గిట్టుతుంది. ఇది ప్రస్తుత జీవితప్రమాణానికి అనుగుణంగా నిర్ణయించబడిందని, యింతకంటె పారిశ్రామికునకు అవసరములేదని ప్రభుత్వము వారి వాదం.

ప్రభుత్వమువారివాదనను చేనేత పారిశ్రామిక ప్రతినిధులు తీవ్రంగా ప్రతిఘటించారు. ఒక్కొక్కమగ్గంపై నలుగురకు పైగా ఆధారపడివుంటారు గనుక నెలకు రు 27 లు చాలదని, ప్రస్తుతం అమలులోవున్న మజూర్లు జీవితప్రమాణాన్ననుసరించే పెరిగినవని, యీ మజూరీలను ఆధారము చేసుకొని ధరలు నిర్ణయిస్తే చాలవరకు తగ్గగలవని చేనేతప్రతినిధులు వాదించారు.

మద్రాసురాష్ట్ర చేనేత కాంగ్రెస్ ప్రతినిధియైన దామర్ల రమాకాంతరావు ప్రస్తుతం నిజంగా కంట్రోలుప్రయత్నము నూనవలసినదని కోరుచూ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ఈతీర్మానాన్ని అధ్యక్షులు త్రోసివుచ్చారు. తరువాత శ్రీరమాకాంతరావుగారు ప్రస్తుతం అమలులోవున్న మజూరీలనే ప్రభుత్వమువారే అంగీకరించి, ధరలను నిర్ణయించుచుండాలని కోరారు. ఈ ప్రతిపాదన కూడా వీగిపోయింది.

రమాకాంతరావుగారి ప్రతిపాదనలను పారిశ్రామిక ప్రతినిధులందరు యేకగ్రీవంగా బలపరిచారు. అయితే యీ సంఘం మొత్తం సభ్యులు 18 మందిలో పారిశ్రామిక ప్రతినిధులు 4 గురు మాత్రమే వుండుటవలన పారిశ్రామికుల కనీసపుకోర్కె అయినా నెగ్గలేకపోయింది. ప్రభుత్వానికి సలహా యివ్వడానికిగాను యేర్పడిన సలహాసంఘం ప్రభుత్వ సూచనలనే బలపరచడానికి వుపయోగిస్తే, యీ సలహాసంఘం యెందుకో, ఇందుకుగాను యింత ఖర్చు శ్రమ యెందుకో, అర్థం కావడం లేదు. చేనేత పారిశ్రామికులందరూ యేకగ్రీవంగా సలహాసంఘంవారు నిర్ణయించిన మజూరీలకు అసమ్మతిని తెలియచేసారు. ఈ విషయంలో చేనేతవారి అభిప్రాయాలకు యెక్కువ ప్రాముఖ్యము యివ్వాలని, వోటింగుఫలితం ముఖ్యంకాదని చెప్పారు. రాష్ట్ర చేనేత కాంగ్రెసుప్రతినిధి తమసంఘం ప్రభుత్వమువారి విధానముతో సహకరించలేదని చెప్పి, సలహాసంఘసభనుండి బైటికి వచ్చేసారు.

సలహాసంఘంవారు నిర్ణయించిన మజూరీలు చేనేతవారికి యెంతమాత్రము చాలవు. ప్రస్తుతం అమలులోవున్న మజూరీలే న్యాయమైనవి. బట్టలధరలు పెరగడానికి చేనేతవారి మజూరీలు కారణంకాదు. మధ్యవర్తకులు చేస్తున్న మోసంవలన ధరలు పెరిగివున్నవి. 1943 చేనేతబట్టలధరల కంట్రోలు ఆర్డరును సెక్షయిల్ వుద్యోగులు అమలుజరిపినట్లయితే గుడ్డలధరలు యెప్పుడో తగ్గివుండేవి. ఇప్పుడు అమలు జరుపబోవుచున్న కంట్రోలు ఆర్డరువలన చేనేతవారికి కష్టాలు కలగనంతకు ప్రజలకు దేవిధమైన మేలుకూడా జరగదు. ప్రభుత్వం ఇక్కడ స్పెక్యులేషను చేయుట కూడా చేనేత కళకైనా ప్రయోజనమును చంపుటకు, హెచ్చుధరలతో తక్కువనాణ్యం గుడ్డను ప్రజలపై రుద్దుటకు యీ కంట్రోలు ఆర్డరు తోడ్పడుతుంది. గుడ్డలో బ్లాక్ మార్కెట్టు విరివిగా సాగుతుంది. కేంద్రప్రభుత్వమువారు కంట్రోల్సును రద్దుచేస్తూవుంటే మన ప్రభుత్వము కంట్రోల్సును పెట్టడం లేనిపోనిగల్లంతులను తెచ్చిపెట్టుకొనుటకే.

చేనేతవారు ప్రభుత్వ విధానాన్ని సహించజాలరు. తమ శక్తికొలది ప్రతిఘటించి, తమ పరిశ్రమ నిలబెట్టుకోవడానికి ప్రయత్నిస్తారు. ప్రజలందరూ చేనేతవారికి దోహద మివ్వాలని మనవి చేస్తున్నాము.

ఇండియాకు అమెరికన్ రాయబారి ఆగమనం

వాషింగటను, ఏప్రిల్ 18: భారత దేశములో అమెరికన్ రాయబారిగా నుండుటకు నియమింపబడిన గ్రేడీగారు సాన్ ఫ్రాంసిస్కో నగరమునుండి మే నెల 2 వేదీన స్టీమరుఎక్కి ఇండియాకు ప్రయాణమౌతారు. వీరికి నేటిరాత్రి వాషింగటను నగరంలో విడ్కోలు విందొసంగబడెను.

ఈ విందుకు అసఫలీగారు అమెరికాలోని బ్రిటిషు రాయబారి యగు ఇర్విను చాపెలు ప్రభువు హాజరైరి. గ్రేడీగారి స్వంతపూరు సాన్ ఫ్రాంసిస్కో నగరము. నేటి రాత్రి విందుకు 40 మంది హాజరైరి.

325 కంట్రోలు కేసులు

మదరాసు, ఏప్రిల్ 19.

ఆహారధాన్యాల కంట్రోలు చేపనింగు ఉత్తరువుల నుల్లంఘించిన కేసులు రాష్ట్రమొత్తంపై 31 మార్చితో అంతమయ్యే పక్షమునందు 325 దాఖలు చేయబడెను. అందు 207 శిక్షలు పడినవి. తక్కినవి విచారణ యందున్నవి. తంజావూరులో అత్యధికం—93.

దృఢగాత్రుల విశ్వాసము

మల్లయుద్ధ ప్రవీణులు మంచి బలప్రయాసము, జవసత్వములపై ఆధారపడి వుండాలి. అందుకు వింకోలూ ఒక "యూనెంటు" అని దానిని వదలుకోలేమని అంటారు. దాని జవసత్వాలు కలిగించే గుణాలు వారికి అదనపు విశ్వాసాన్ని చేకూర్చుతవి.

VINCOLA.

నీవు మెక్లిన్స్‌తో ఈరోజు పల్లు తోమినావా?



అవును, అది నాకు అనుకూలమైనది

మెక్లీన్స్

పెరాక్సైడ్

టూత్ పేస్టు

అందరుకెమిస్టులవద్ద, అన్నిస్టోర్లలో అమ్మబడును.

ఈ సొగసైనవి ఇపుడు దొరకును

మెత్తగా వ్రాసే

EVERSHARP

ఎవర్‌షార్ప్

కలములు, పెన్సిళ్ళు



మీ వ్రాతను, మీ ఆలోచనను చురుకుగా నడిపేందుకు ఎవర్‌షార్ప్‌లు తిరిగి వచ్చినవి. నున్నటి స్ట్రీంలైన్ డిజైను...తళతళ లాడే లోతైన జేబుక్లిప్పు...సిరా హెచ్చుగా కారటాన్నీ, కక్కటాన్నీ నివారించే మాజిక్ ఫీడ్...తక్కువ సిరా పోతతో ఎక్కువమాటలు వ్రాస్తుంది. పూర్తిగా బంగారపు మాజిక్ పాయింటు అవటంచేత నిశ్చయంగా మెత్తగా వ్రాస్తుంది. ఇకదీనితో జతకలిసే ఫెదర్‌వైట్ రిపీటర్ పెన్సిలు, మరకిరంగిలాగ పెన్సిలు రుములుకులను అందజేస్తుంది.

ఎవర్‌షార్ప్ కుంచే ఈ విశిష్ట లక్షణాలను గమనించండి!

మాజిక్ పాయింటు... మీ వ్రాతకు మీ వ్యక్తిత్వం ఇస్తుంది... ఎంతో మెత్తగా, నిశ్శబ్దంగా వ్రాస్తుంది.

మాజిక్ ఫీడ్... సిరా ఎక్కువ కారడాన్ని కక్కటాన్ని నివారిస్తుంది. తక్కువ సిరా పోతతో ఎక్కువ మాటలు వ్రాస్తుంది.

మాజిక్ బట్టన్ : క్లిక్ !... తక్షణమే కొత్త సీసాలకు వస్తుంది. మెలిపెట్ట నక్కర్లేదు, తిప్ప నక్కర్లేదు.

ఎల్లకాలం సర్వీసు గ్యారంటీ... ఎవర్‌షార్ప్ గోల్డు నీలో కలానికీ, పెన్సిలుకూ సర్వీసు జీవితపర్యంతమే కాదు, ఎల్లకాలం వూటీఇవ్వబడినది.

ఎవర్‌షార్ప్ కొనండి, ఉత్తమమైనదాన్ని కొన్నవారవుతారు!

మీ డీలరువద్ద దొరకుతుంది — అక్కడ స్టాకులేకపోతే మాకు వ్రాయండి:—

ఎవర్‌షార్ప్ ఏజన్సీ - ప్రొప్రయిటర్సు: పి. టి. సోరోజ్ హా, సన్ అండ్ కంపెనీ.

హెడ్ ఫీసు:— బాంబే మ్యూచుయల్ బిల్డింగు, హార్నీ రోడ్డు, బొంబాయి.

బ్రాంచీలు:— 10, చౌరంగీ, కలకత్తా, మాల్ మాన్షన్, మాల్, లాహోరు, 2, సౌత్ పెరేడ్, బెంగుళూరు.